## ఏడేళ్ల తర్వాతే ఐఈపీఎఫ్‌నకు బదిలీ చేయాలి

దిల్లీ: మార్పిడి రహిత డిబెంచర్లు (ఎన్‌సీడీ) లేదా బాండ్లకు సంబంధించి క్లెయిమ్ చేసుకోని నిధులను కాలావధి (మెచ్యూరిటీ) ముగిసిన తేదీ నుంచి ఏడేళ్ల తర్వాతే ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపీఎఫ్)కు బదిలీ చేయాలని సెబీ ప్రతిపాదించింది. ఈ మేరకు కంపెనీల చట్టం, ఐఈపీఎఫ్ నిబంధనలకు తగ్గట్లుగా లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్ (ఎల్‌ఓడీఆర్) నిబంధనల్లో సవరణలు చేయనున్నట్లు తన చర్చా పత్రంలో వెల్లడించింది. ప్రస్తుతం కంపెనీల చట్టంలోని సెక్షన్ 125 ప్రకారం.. బాండ్ల డబ్బులను మదుపర్లు క్లెయిమ్ చేసుకోని పక్షంలో, వడ్డీతో కలిపి ఆ పూర్తి మొత్తాన్ని కాలావధి ముగిసిన తేదీ నుంచి ఏడేళ్ల తర్వాతే ఐఈపీఎఫ్‌నకు బదిలీ


ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వేల రూ.5/ - పేజీలు : 8 సోమవారం 27 అక్టోబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79








PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఇస్రో ఎల్‌వీఎం రాకెట్ సిద్ధం



- సీఎంఎస్-03 కమ్యూనికేషన్ శాటిలైట్ ప్రయోగానికి సర్వంసిద్ధం
- నవంబర్ రెండో తేదీన ఈ రాకెట్‌ను ప్రయోగించనున్నామని ఇస్రో వెల్లడి
- కమ్యూనికేషన్ సేవలు అందించే లక్ష్యంతో మల్టీబ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్‌ను ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ సాయంతో కక్షలో ప్రవేశపెట్టాలని నిర్ణయించడం తెల్సిందే.

5లో




## దేశవ్యాప్త ఎస్ఐఆర్ తొలివిడతపై ఈసీ సమావేశం

- 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలతో సహా 10 నుంచి 15 రాష్ట్రాల్లో తొలి విడత ఎస్ఐఆర్ నిర్వహించే తేదీలను ప్రకటించే అవకాశం
- వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో సాధ్యమైనంత త్వరగా ఎస్ఐఆర్‌ను పూర్తి చేయాలని భావిస్తోంది ఎన్నికల కమిషన్

# ముగ్గురికీ సవాలే!



### రేవంత్‌రెడ్డి, కేటీఆర్, కిషన్‌రెడ్డిలకు ప్రతిష్టాత్మకం
### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపే ప్రధాన ధ్యేయం
### వ్యూహ రచనలో మూడు ప్రధాన పార్టీల నేతలు

హైదరాబాద్

వచ్చే నెల 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మూడు ప్రధాన పార్టీల్లోని ముగ్గురు ముఖ్య నేతలకు ప్రతిష్టాత్మకంగా మారింది. తమ పార్టీని గెలిపించే బాధ్యత వీరి భుజస్కంధాలపై ఉంది. దీంతో ముగ్గురూ ఈ ఎన్నికను ఆషామాషీగా తీసుకోవడం లేదు. తమకిది ఓ సవాల్‌గా భావించి సత్తా చాటుకోవాలనుకుంటున్నారు. అంతేకాదు, వారికీ ఎన్నిక చాలా అవసరమని.. వారి నాయకత్వానికి లిట్మస్‌టెస్ట్‌గా మారనుందని రాజకీయ పరిశీలకులు సైతం భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ పార్టీ గెలుపు ఎంతో అవసరం. ఎందుకంటే ఆయన అధికారంలోకి వచ్చాక దాదాపు రెండేళ్లకు జరుగుతున్న ఎన్నిక కావడంతో ఆయన పని తీరుకు గీటురాయి కానుంది. ఆయన పాలన తీరుకు ప్రజలిచ్చే తీర్పుగానే చాలామంది భావిస్తున్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక కంటోన్మెంట్‌కు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిచినప్పటికీ, రేవంత్ సీఎం అయ్యాక స్వల్ప సమయంలోనే ఆ ఎన్నిక జరిగినందున దానిని ఆయన పనితీరుకు నిదర్శనమనలేదు. ఇప్పుడు మాత్రం ఆయన పాలనకు ప్రజలిచ్చే మార్కులుగా పరిగణిస్తున్నారు. 2023లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి గెలిచిన - మిగతా2లో



## ఇందిరమ్మ ఇంటి బిల్లుల చెల్లింపుల్లో స్వల్ప మార్పులు

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్

ఇందిరమ్మ ఇంటికి దశలవారీగా అందించే బిల్లుల చెల్లింపుల్లో స్వల్ప మార్పులు చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణంలో జాతీయ ఉపాధి హామీ పథకం - మిగతా2లో


## కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇంటికి బుల్డోజర్

- కారు కావాలో.. బుల్డోజర్ కావాలో ప్రజలు తేల్చుకోవాలి
- రాష్ట్రంలో రౌడీషీటర్ల పాలన నడుస్తోంది: కేటీఆర్
- రాష్ట్రంలో మైనార్టీ ప్రాతినిధ్యంలేని ప్రభుత్వం ఉందని ఎద్దేవా
- తుపాకీ రోహిన్‌రెడ్డి పెట్టిండా.. సుమంత్ పెట్టిండా
- అలీబాబా దొంగల ముఠాలా పాలన తయారైంది
- లిక్కర్ బాటిల్స్ స్టిక్కర్ కాంట్రాక్ట్ కోసం సీఎం అల్లుడు, మంత్రి కొడుకు పోటీ పడ్డారు



బంజారాహిల్స్/గోల్కొండ:

రాష్ట్రంలో దండుపాళ్యం ముఠా పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం తెలంగాణ హెూటల్స్ కార్మిక యూనియన్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోనూ, అనంతరం జూబ్లీహిల్స్ ప్రచారంలోనూ కేటీఆర్ మాట్లాడారు. 'మంత్రి ఓఎస్‌డీ తుపాకీతో బెదిరించారని మంత్రి ఇంటికి పోలీసులు వెళ్లారు. మంత్రి బిడ్డ బయటకు వచ్చి తుపాకీ ఇచ్చింది రేవంత్‌రెడ్డి, రోహిన్‌రెడ్డి అని చెప్పారు.. మంత్రి భర్త తుపాకీ ఇచ్చారని పోలీసులు అంటున్నారు. రాష్ట్రంలో రౌడీషీటర్ల పాలన నడుస్తోంది'అని అన్నారు. తుపాకీ రోహిన్‌రెడ్డి పెట్టిండా.. సుమంత్ పెట్టిండా అని ప్రశ్నించారు. అలీబాబా దొంగల ముఠాలా - మిగతా2లో



# ఎమ్మెల్యేలకూ డీసీసీ పదవులు

- డీసీసీ ఇచ్చినా రెండు పదవుల కిందికి రాదు
- మంత్రుల మధ్య వివాదం ముగిసిన అధ్యాయం
- పార్టీ లైన్ దాటితే హైకమాండ్ నిఘాలో ఉంటారు
- కేసీఆర్‌ను ఉద్యమ నేతగా గౌరవిస్తాం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌దే గెలుపు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్

న్యూఢిల్లీ

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ఎంపిక ఈ నెలాఖరు నాటికి పూర్తికావచ్చని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కొందరు ఎమ్మెల్యేలకు కూడా డీసీసీ పదవులు ఇచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఆదివారం ఢిల్లీలో ఆయన విలేకరులతో చిట్‌చాట్ చేశారు. 'కాంగ్రెస్ పార్టీ కొన్ని సందర్భాల్లో నిక్కచ్చిగా ఉండదు. పార్టీలో రెండు పదవులు ఉండొద్దు అనే నిబంధన ఉంది. కానీ, కొంతమంది ఎమ్మెల్యేలకు కూడా డీసీసీ అధ్యక్ష పదవులు ఇచ్చే అవకాశం ఉంది. డీసీసీ అధ్యక్ష పదవికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భార్య పద్మావతి కూడా దరఖాస్తు చేసుకున్నారన్న విషయం నాకు తెలియదు. ఎమ్మెల్యేలకు డీసీసీ అనేది పదవి కిందకు రాదు కాబట్టి కొంతమంది ఎమ్మెల్యేలను, కార్పొరేషన్ల చైర్మన్లను ఈ పోస్టులకు పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. ఇద్దురు ముగ్గురు ఎమ్మెల్యేలు డీసీసీ బరిలో ఉన్నారు. నామినేటెడ్ పదవుల్లో పాత వారికే అవకాశాలు ఇవ్వాలనేది అధిష్టానం ఆలోచన. నాలుగైదు జిల్లాలకు కొత్త డీసీసీలు వస్తారు. వారం పదిరోజుల్లో డీసీసీలను ప్రకటించే అవకాశం ఉంది'అని వివరించారు. రాష్ట్రంలో మంత్రుల మధ్య చోటుచేసుకున్న వివాదం ముగిసిన అధ్యాయమని మహేశ్‌కుమార్‌గౌడ్ - మిగతా2లో



## స్వేచ్ఛా వాణిజ్యం బలోపేతం

- స్వేచ్ఛా విపణితో భారత్, ఆసియాన్ దేశాల ప్రజలకుఎంతో ప్రయోజనమని వ్యాఖ్య
- అమెరికా సుంకాల మోత వేళ ఆసియాన్‌తో బంధం బలోపేతంపై దృష్టి
- అంతర్జాతీయ సుస్థిరాభివృద్ధికి భారత్-ఆసియాన్ భాగస్వామ్యమే గట్టి పునాది
- ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని
- ప్రపంచ శాంతిభద్రతలకు ఉగ్రవాదం సవాల్‌గా మారిందని ఆందోళన వ్యక్తంచేసిన మోదీ

### కుమ్రం భీమ్ పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకం

'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ 5

# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

**వైద్య శాఖ టాస్క్ పోర్స్ నివేదిక బయట పెట్టాలి**
**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ను ప్రక్షాళన చేయాలి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజుజి**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 26 :**సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. కేకే భవన్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కనీస సౌకర్యాలు లేకుండా,ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులలో వరుస ఘటనలు జరుగుతున్న జిల్లా అధికారులు స్పందించటం లేదని విమర్శించారు. రాష్ట్ర టాస్క్ పోర్స్ అధికారుల నివేదిక బయట పెట్టాలని అన్నారు. ఇప్పటికే జిల్లా లో 17 ప్రైవేట్ ఆసుపత్రులకు పెయిన్ వేసినట్టు వార్తలు వస్తున్నాయి.25 మంది నకిలీ వైద్యులను ఐఎంఏ గుర్తిస్తే జిల్లా ఆరోగ్య అధికారులు ఎం చేస్తున్నారని అన్నారు.తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..రాష్ట్ర అధికారులు తనిఖీ లు చేస్తుంటే జిల్లా అధికారులు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు.మందులు, టెస్ట్ లకు అంతు లేకుండా ఉన్నదని అన్నారు. ల్యాబ్, స్కానింగ్ సెంటర్ లను కూడా పర్యవేక్షణ చేయాలనీ అన్నారు.కనీసం స్కానింగ్ మెషిన్ కూడా తనిఖీ చేయటం లేదంటే ఆరోగ్య శాఖను వెంటనే మంత్రి గారు ప్రక్షాళన చేయాలని




అన్నారు.లేనిచో ఆందోళన చేస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు మాణిక్యం, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గరీబోడి భూమిపై రియల్ ముఠా డేగ కన్ను.

**ముచ్చర్ల ప్రభుత్వ భూములు కబ్జా**
**కోట్ల రూపాయల విలువగల భూములకు ఎసరు**
**భూ కబ్జాలకు పాల్పడుతున్న రియల్ వ్యాపారులు**
**చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 26:** నిల్వ నీడలేని నిరుపేద కుటుంబానికి గత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ సాగు కోసం కొంత భూమిని కేటాయించింది.ఇప్పుడు ఆ భూమిపై కొంత మంది పెద్దల కన్ను పడింది.అభూమికోసం అమాయకులను ఆసరగా చేసుకొని కోట్లు విలువ చేసే భూమిని కబ్జా చేయడానికి పథకం వేశారు. ఆ రైతునుండి కోట్లు విలువ చేసే భూమిని కొనుగోలు చేశారు. అసైన్డ్ భూములే లక్ష్యంగా పెట్టుకొని కొందరు రియల్ వ్యాపారులు,ప్రజా ప్రతినిధులు ఈ దందా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల గ్రామ శివారులోని 98 సర్వే నంబర్ లోనీ భూమిని అప్పటి ప్రభుత్వం అసైన్డ్ చెయ్యగా ఆభూమి అను వంశీకంగా వచ్చిన ఉట్ల బాల మణి కి 98/74/2 నెంబర్ గా కేటాయించింది. అదే భూమిలో వ్యవసాయం చేసుకుంటూ బతకాలని కేటాయించారు. ఈ భూమి మల్కాపూర్ నుండి పటాన్చెరు కు వెళ్ళే ప్రధాన రహదారి కి అనుకొని ఉంది. ప్రస్తుతం అక్కడ ఎకరం భూమి రెండు నుండి మూడు కోట్ల వరకు మార్కెట్ ధర పలుకుతుంది. దీంతో కొన్ని రోజుల క్రితం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు చేతులు కలిపి కోట్ల విలువ చేసే అసైన్డ్ భూములను కైవసం చేసుకొన్నారు. కాగ 98 సర్వే నంబర్ లోని 20 గుంటల భూమి లో ఇప్పటికే కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ప్రజాప్రతినిధులు కలసి బోరు వేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంత జరుగు తున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం విచారకరంగా ఉంది.98 సర్వే నంబర్ లో ఉన్న మరికొందరికి పాసు పుస్తకాలు ఉన్నా భూమి లేదు.ప్రస్తుతం పేదలకు ఇళ్లు కట్టుకోవడానికి కూడా స్థలాలు లేక కిరాయి ఇళ్ల లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.మరి కొందరు ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనా వారికి కట్టుకోవడానికి స్థలం లేక ఇల్లు నిర్మించుకోలేక పోతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు,కబ్జా కారులకు మాత్రం కోట్ల రూపాయల విలువచేసే భూములు సునాయసంగా అందుతున్నాయి. మండల పరిధిలోని అనేక చోట్ల అసైన్డ్ భూముల మీద ప్రజా ప్రతినిధులు,రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడిందంటే భూమి వారి హస్త గతంకావాల్సిందే.పేదల కోసం ఇచ్చిన భూములు వారి అవసరాలకోసం వారి దీన స్థితిని చూసి



తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆ భూమికి కంచ వేసి కోట్ల రూపాయల కు అమ్మి వేస్తున్న సంఘటనలు కోకొల్లలుగా కనిపిస్తున్నాయి. అసైన్డ్ భూములు అమ్మినా కొన్నా చట్టివేతిరేకమని తెలిసి నా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్తానిక ప్రజా ప్రతినిధులు మానడం లేదని మండలంలో చర్చనీయాంశంగా మారింది.అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్తానిక ప్రజా ప్రతినిధులను కలుపు కొని ఈ దందా జోరుగా కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారుపలువురు.

# శ్రీరామ్ క్లోరో కేం యజమాన్యం మొండి వైఖరి విడనాడాలి.

**బదిలీలను, సస్పెండ్, టర్మినేశాన్ లను వెంటనే ఎత్తివేయాలి.**
**సిఐటియు నేత కే రాజయ్య హెచ్చరిక.**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 26:** జిన్నారం మండలంలోని కాజీపల్లి పారిశ్రామిక ప్రాంతంలో గల శ్రీరామ్ క్లోరోకేం ప్రైవేట్ లిమిటెడ్ యజమాన్యం మొండి వైఖరి విడనాడాలని, కార్మిక చట్టాలకు విరుద్ధంగా సస్పెండ్ చేయడం బదిలీలు చేయడం ఉద్యోగాల నుంచి తొలగించడం వెంటనే మానుకోవాలని సిఐటియూ డిమాండ్ చేస్తుంది, లేకపోతే కార్మికుల తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, సంగారెడ్డి లోని డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ (డీసీఎల్) రవీందర్ రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి కే రాజయ్య మాట్లాడుతూ శ్రీరామ క్లోరో కేం కంపెనీ యజమాన్యం కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతుందని, కార్మిక చట్టాలను ఏమాత్రం అమలు చేయడం లేదని, పెట్టిన యూనియన్ రద్దు చేయడం కోసం కార్మికులను బలవంతంగా బెదిరిస్తుందని ఆయన అన్నారు. బెదిరింపులు మానుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన అన్నారు. కార్మికుల తోని సంతకాలు చేయించుకోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. యూనియన్ పెట్టారనే కక్షతో విశాఖపట్నంలోని పరిశ్రమకు బదిలీలు చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు.అకారణంగా కార్మికులను సస్పెండ్ చేస్తుందని ఆయన తెలిపారు, తెలిపారు.పరిశ్రమ యజమాన్యం కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని ఆయన అన్నారు.కార్మిక వ్యతిరేక చర్యలు విరమించకపోతే కార్మికుల తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు . పరిశ్రమ యజమాన్యం కార్మికుల హక్కులను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. పరిశ్రమలో వెంటనే వేతన ఒప్పందం పూర్తి చేయాలని ఆయన అన్నారు, కార్మికుల సమస్యలపై ప్రశ్నిస్తున్నందుకు వేధింపులు ఎందుకని ఆయన అన్నారు. కార్మిక చట్టాలాంటె యజమానికి లెక్క లేదని ఆయన కార్మికులకు అండగా ఉండి ఉద్యమిస్తామని ఆయన చెప్పారు.



# సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**

**చౌటుప్పల్. అక్టోబర్ 26. ప్రభాత సూర్య:** నవంబర్ 08న రామన్నపేటలో జరిగే సీఐటీయూ జిల్లా 4 వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం చౌటుప్పల్ మండలం, మల్కాపురం ఇండస్ట్రియల్ పార్కులో శ్రీ ఆందోల్ మైసమ్మ మినీ గూడ్స్ డ్రైవర్ సెండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం టాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి పాషా లు పాల్గొని మాట్లాడుతూ... ఐక్యత, పోరాటం నినాదంతో ఆవిర్భవించిన సీఐటీయూ అనునిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం అని తెలియజేశారు. నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ కార్మికులకు నష్టం కలిగించే నూతన మోటర్ వాహన చట్టం 2019 ని తీసుకువచ్చిందని దాని ఫలితంగా రవాణా రంగం నుంచి బలవంతంగా కార్మికులు నెట్టివేయబడతారని తెలిపారు. పాత కాలం పద్ధతిలో యజమాన్యాల పరిధిలో పనిచేసే కార్మికులుగా మిగిలిపోతారని తెలియజేశారు.మరోవైపు రోడ్డు ప్రమాదాల నివారణ పేరుతో రోడ్డు ప్రమాదం జరిగిన ప్రమాద స్థలంలో డ్రైవర్ లేకుండా వెళ్లకూడదు అనే పేరుతో, హిట్ అండ్ రన్ పేరుతో డ్రైవర్లను కఠినంగా శిక్షించే విధంగా భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 106 (1) (2) చట్టాన్ని తీసుకువచ్చి డ్రైవర్లకు 7 లక్షల జరిమానా, 10 సంవత్సరాల జైలు శిక్షను వేధించే విధంగా చట్టం తెచ్చిందని దీని రద్దు చేయాలని



డిమాండ్ చేశారు. మరోవైపు కార్మికుల పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను సజీవ సమాధి చేస్తుందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు.8 గంటల కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలు చేస్తూ లేబర్ కోడుల్లో పొందుపరిచారని రాష్ట్ర ప్రభుత్వం దానికి మద్దతుగా 282 జీవోను తీసుకొచ్చి 10 గంటల వరకు పని చేయాలని కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే కుట్ర చేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా కార్మికులను ఐక్య పోరాటాలకు సిద్ధం చేయడం కోసం ,కార్మికుల సమస్యలు చర్చించడం కోసం ,భవిష్యత్ పోరాటాల నిర్వహణ కోసం నవంబర్ 08 న రామన్నపేట లో జరిగే సిఐటియు జిల్లా మహాసభల జయప్రదం కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జొన్నకంటి దేవయ్య , ట్రాన్స్పోర్ట్ నాయకులు స్వామి గౌడ్ జావిద్ ,స్థానిక యూనియన్ అధ్యక్ష ,కార్యదర్శులు యాదగిరి లింగస్వామి నాయకులు గురువయ్య మహబూబ్, సురేందర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంట పండించిన రైతాంగానికి ప్రభుత్వం తీసుకొచ్చిన కాపాస్ కిసాన్ యాప్ ను వెంటనే రద్దు చేయాలి సిపిఎం డిమాండ్..




**మర్రిగూడ అక్టోబర్ 26 ప్రభాత సూర్య** మర్రిగూడ మండల పరిధిలో సరంపేట ఎర్రగండ్లపల్లి గ్రామాలలో కాటన్ మిల్లులు ఉన్నాయి సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి పత్తి కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు రైతాంగము ఆరుగాలము కష్టపడి పండించిన పంటలకు ఈ విధంగా ఈ ప్రభుత్వాలు ఇలాంటి కండిషన్స్ తీసుకురావడం చాలా దురదృష్టకరమని ఆయన అన్నారు ఈ యాప్ వల్ల చిన్న సన్న కారు కౌలురైతులు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది, ప్రభుత్వాలు అధికార యంత్రాంగం ఈ సమస్యలను గమనించి ఈ యాప్ పద్ధతిని రద్దు చేయాలని అన్నారు రైతాంగానికిఇబ్బంది పెట్టే.పరిస్థితి తెస్తున్నారు దీనివలన పత్తి రైతాంగం కపాస్ కిసాన్ యాప్ వల్ల నష్టపోతారని ఆయన అన్నారు అందుకోసం ఈ ప్రభుత్వాలు గతంలాగే రైతులు పత్తిని స్వేచ్ఛగా మిల్లులకు తీసుకొని పోయే అమ్ముకునే.విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. గతం లాగే.అమ్ముకునే వెసులుబాటు చేయాలి లేనిపక్షంలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడతారు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి కాపాస్ కిసాన్ యాప్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు రైతులు పండించిన పత్తిపంటను ఎక్కడైనా స్వేచ్ఛగా అమ్ముకునే సౌకర్యం కల్పించాలని పత్తిదిగుమతి పై ఉన్న 11 శాతం సుంకాన్నికొనసాగించాలని పత్తి.క్వింటాల్ ధర 10.0 75రూపాయల నిర్ణయించాలని పత్తి కొనుగోలు బాధ్యత నుండి తప్పుకోవడానికి ధరల వ్యత్యా స.పథకం అట్లాగే పత్తి పంటకు 475 రూపాయల బోనస్ రైతులకు.అదనంగా ప్రభుత్వం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు......

## చిన్న నాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

**1994-95 స్నేహబంధం టీం సంస్థాన్**



**నారాయణపూర, అక్టోబర్ 26( ప్రభాత సూర్య)**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల కేంద్రానికి చెందిన రాపోలు రాజేష్ అనారోగ్యంతో మృతి చెందారు. వారి చిన్న నాటి మిత్రులు 1994-95 ఎస్ఎస్సి స్నేహబంధం టీం రాపోలు రాజేష్ కుటుంబానికి ఆదివారం రోజున మిత్రులు అందరు కలిసి104500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయం రాజేష్ కూతురు మౌన్యశ్రీ పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేయడం జరిగింది. డిపాజిట్ పాస్ బుక్ ని రాజేష్ కుటుంబానికి వారి నివాసంలో అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో తోటి మిత్రులు పున్న%శీ%యాదగిరి, పొట్ట సత్తయ్య గౌడ్, సురుకంటి రాజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వందనపు నాగేష్, బద్దుల మల్లేష్ యాదవ్,వీరమల్ల అంజయ్య గౌడ్, పిన్నింటి రామిరెడ్డి, పోలోజు వెంకటాచారి, ఈదులకంటి కైలాసం గౌడ్, కొండ్రు మహేష్, సురపల్లి శ్రీనివాస్,శానాజ్ బేగం తదితర చిన్న నాటి మిత్రులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పులుల లెక్కింపు కార్యక్రమానికి స్వచ్ఛంద సేవకులకు ఆహ్వానం

**: శ్రీధర్ రావు జిల్లా అటవీ శాఖాధికారి.**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్26:** దేశవ్యాప్తంగా నవంబర్ 20 నుండి 26 వరకు నిర్వహించనున్న ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ కార్యక్రమం విజయవంతంగా జరగేందు కు స్వచ్ఛంద సేవకులు ముందుకు రావాలని జిల్లా అటవీ అధికారి శ్రీధర్ రావు ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమం దేశంలోని అన్ని అటవీ బీట్ లలో ఒకేసారి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి బీట్ కు ముగ్గురు సభ్యులతో కూడిన బృందం అవసరమని, అటవీ సిబ్బంది పరిమితంగా ఉండటంతో, స్థానిక పట్టభద్రులు, డిగ్రీ మరియు పీజీ విద్యార్థులు స్వచ్ఛంద సేవకులుగా ముందుకు రావాలని కోరారు.స్వచ్ఛంద సేవకులు ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ కలిగి ఉండాలని, సంబంధిత ప్రాంతానికి చెందిన స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారికి ప్రాథమిక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈనెల 27న సంగారెడ్డిలో ఫీల్డ్ స్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారుఈ లెక్కింపుకార్యక్రమంలో పాల్గొనదలచిన వారు తమ వివరాలను జిల్లా అటవీ అధికారి కార్యాలయం, సంగారెడ్డి లో (మల్కాపూర్ క్రాస్ రోడ్ సమీపంలో) వ్యక్తిగతంగా హాజరై నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు ఇలా నమోదు చేసుకున్నవారిలో ఎంపిక చేసిన వారికి త్వరలో ఒక శిక్షణ తరగతి నిర్వహిస్తామని తెలిపారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి**




**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 26( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పేరె రమేష్ - సరిత దంపతుల కుమార్తె అలేఖ్య- అబినాష్ దంపతుల వివాహము కె ఆర్ సి గార్డెన్ దండు మల్కాపురంలో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో ఇరుకుల్ల ప్రేమ్ చందర్, పేరే శేఖర్, కాలే కోటీ, వెంకం భాయి తండ మాజీ సర్పంచ్ పాండు నాయక్, ఆంధ్రప్రభ రిపోర్టర్ కొండ శ్రీకాంత్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు గొల్లూరి యాదగిరి, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, ధాత్రిక్ సత్తి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

జిల్లా నూతన కమిటీ ఎన్నిక
జిల్లా అధ్యక్షులుగా బి. యాదయ్య
ప్రధాన కార్యదర్శిగా యాకోబ్ నాయక్ ఎన్నిక

**నల్గొండ అక్టోబర్ 26 ప్రభాత సూర్య** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నల్గొండ జిల్లా నూతన కమిటీని శనివారం స్థానిక స్టే ఇన్ హోటల్లో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా బి యాదయ్య విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోలర్ నల్గొండ, ప్రధాన కార్యదర్శిగా వి యాకుబ్ నాయక్ ఎంపీడీవో నల్గొండ, ఉపాధ్యక్షులుగా జె కాసిం, డిప్యూటీ ఈ ఈ ఇరిగేషన్,ఎండి మహమ్మద్ అలీ,అసిస్టెంట్ రిజిస్టర్ నల్గొండ జ్యోతిలక్ష్మి ఎంపీడీవో శాలిగౌరారం, జాయింట్ సెక్రటరీలు గా ఎండి అనీఫ్, డిప్యూటీ మెడికల్ ఆఫీసర్, కే వెంకయ్య డిపిఓ నల్గొండ, ప్రచార కార్యదర్శిగా ఏ మాధవరెడ్డి ఎంపీ ఓ చండూర్, పబ్లిసిటీ కార్యదర్శిగా ఎం చెన్నకేశవులు, డిప్యూటీఈ ఈ పిఆర్ నల్గొండ. కల్చరల్ సెక్రటరీగా వి శివకుమార్ రిజిస్టర్ నల్గొండ. ఈసీ మెంబర్ గా అమరేందర్ లను ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. ఈ మేరకు నూతన కమిటీ సభ్యులకు నియామక ఉత్తర్వులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ అందజేశారు. అలాగే నూతన అధ్యక్షుడు యాదయ్య అసోసియేట్ అధ్యక్షునిగా బి అమరేందర్ గౌడ్ ట్రెజరర్ గా సందీప్ రేడ్డి ల ను నియమించారు. ఈ కార్యక్రమంలో టిజిఓస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఏ ఏ సత్యనారాయణ సత్యనారాయణ సత్యనారాయణ, రాష్ట్ర ట్రెజరర్ మంద ఉపేందర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావిరాల శ్రీనివాసమూర్తి జిల్లాకు చెందిన గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ వారాహి ఆలయ నిర్మాణానికి భూమి పూజ.



**నల్లగొండ,అక్టోబర్ 26 ప్రభాత సూర్య** జిల్లా కేంద్రం సమీపంలోని చర్లపల్లి శివారులో నూతనంగా నిర్మించే శ్రీశ్రీశ్రీ వారాహి శ్రీ శక్తి పీఠం ఆలయ నిర్మాణానికి ఆదివారం వేదమూర్తుల వేద పండితుల మంత్రోచ్ఛరణాల నడుమ భక్తిశ్రద్ధలతో భూమి పూజ నిర్వహించారు. ఆలయంలో వారాహి అమ్మవారు, లలితాంబికా దేవి, రాజ్యశ్యామల, కాలభైరవుడు, విగ్నేశ్వర విగ్రహాల ప్రతిష్టాపనకు ఐదు రకాల హోమాలను నిర్వహించారు. పీఠాధిపతి స్వామి ఈశ్వర నందగిరి, ఉత్తరాధికారి మహర్షి తొర్ల రమేష్ బాబు సమక్షంలో హోమాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షురాలు గంట్ల లక్ష్మి, అధ్యక్షురాలు కేతిరెడ్డి కవిత, కార్యదర్శి అక్కెనపల్లి కిరణ్, కోశాధికారి మండడి సురేందర్ రెడ్డి, సభ్యులు ఆలంపల్లి గోవర్ధనగిరి, రావుల శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి శ్రీనివాసరావు, అరుణ,లతా, విజయ్, పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ఈ ఆలయము రాబోయే రోజుల్లో భక్తుల విశ్వాసం పొందుతూ దేదీప్యమానంగా వెలుగొందుతూ ప్రసిద్ధి పొందుతుందన్నారు అమ్మవారి వలన ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి అవుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం

## ఈనెల 29 న కలెక్టరేట్ ముట్టడి

బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్



**నల్గొండ అక్టోబర్ 26 ప్రభాత సూర్య** విద్యార్థుల ఫీజ్ రీయాంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడిదల చేయలని డిమాండ్ చెస్తు రాష్ట్ర కమిటీ పిలుపు మెరకు ఈనెల 29 బుధవారం రోజున చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ను నల్గొండ జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు.

## మియాపూర్ లో కమ్మ సంఘం 29 వ కార్తీకమాస వనభోజన మహోత్సవం..




మియాపూర్ ప్రభాత సూర్య : మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్స్ లో జరిగిన కమ్మ సంఘం పఠాన్ చెరువు, బి.హెచ్.ఇ. ఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ కు చెందిన వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్మ సంఘం 29 వ కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మన్నే సతీష్ కుమార్ , సీనియర్ నాయకులు బండి రమేష్ , కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , నార్నె శ్రీనివాసరావు ల గాంధీ. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంను నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఇది ఒక శుభపరిణామం అని,కమ్మ సంఘం సభ్యులు ఐక్యత గా ఉండాలి. కమ్మ సంఘం సభ్యులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా కమ్మ సంఘం కుటుంబ సభ్యులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని, తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి అని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. కార్తీక మాస వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఒకే చోట చేరుకుంటామని, సమాచార మార్పిడి వీలుగా ఉంటుంది అని, అందరి యోగక్షేమాలు, చిరునామాలు తెలుసుకోవడానికి ఎంతగానో మెలుగుతామని గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చెరువు, బి.హెచ్.ఇ. ఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ కమ్మ సంఘం సభ్యులు డాక్టర్ లయన్ ఘట్టమనేని బాబు రావు, చంద్రమౌళి , కొల్లి వెంకటేశ్వర రావు, రావి పాపారావు, శివ కోటేశ్వరరావు, రాజా, సత్య , బి ఎల్ వి కుటుంబ రావు, అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## హస్త కళలను పరిశీలించిన నార్వే దేశీయుడు



**చౌటుప్పల్. అక్టోబర్ 26.ప్రభాత సూర్య:** ప్రకృతి రంగుల చేనేత వస్త్రాలు, ప్రాచీన హస్తకళలు, వెదురుతో తయారుచేసిన వస్తువులు అద్భుతంగా ఉన్నాయని నార్వేకి చెందిన లార్స్ నీల్సన్, ఫ్యాషన్ డిజైనర్ స్వాతి బింటే ప్రశంసించారు. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లో జాతీయ పురస్కార గ్రహీత దుద్యాల శంకర్ ఇంటిని సందర్శించారు. ప్రకృతి నుంచి సేకరించిన మూలికలతో వస్త్రాలకు రంగులు అద్దే ప్రక్రియను, మగ్గంపై వస్త్రాలను నేసే విధానాన్ని వారు పరిశీలించారు. దండు మల్కాపురంలోని టెక్స్టైల్ పార్కులో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి నెలకొల్పిన హస్తకళల వర్క్ షాప్ మినీ క్రాఫ్స్ ను సందర్శించారు. ప్రాచీన చేనేత హస్తకళలైన బాతిక్ బ్లాకు స్క్రీన్ టై అండ్ డై పద్ధతుల్లో నేటి తరానికి అనుగుణంగా తయారు చేస్తున్న కాటన్ వస్త్రాలను పరిశీలించారు. మరుగున పడిపోతున్న ప్రాచీన కళలను వెలికి తీసి పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తున్న కృష్ణమూర్తిని వారు అభినందించారు. వెదురుతో ఇళ్లను నిర్మించడంతోపాటు వివిధ రకాలుగా కళాకారుడు శ్రవణ్ తయారుచేసిన వినిమయ వస్తువులను వారు పరిశీలించారు. ప్రకృతికి నష్టం కలిగించకుండా చెట్లన నరకకుండా వెదురుతో నిత్యవసర వస్తువులు కళాఖండాలు సృష్టిస్తూ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్న శ్రవన్ ను వారు అభినందించారు.

## 1820 సర్పంచ్, 808 ఎంపిటిసి,79 జడ్పిటీసి లను కేటాయించాలన్న సంగెపు ఎల్లన్న

ఎబీడీఇ రిజర్వేషన్ ప్రకారం సీట్లు
కేటాయించాలి తంగళ్లపల్లి తిరుపతి
రజకులను కార్మికులుగా గుర్తించాలి సంగం లక్ష్మణ్



**మంచిర్యాల, అక్టోబర్ 26( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం పెంచే ఎన్నికలకు పోవాలని సంగెపు ఎల్లన్న అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు సంగం లక్ష్మణ్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దొడ్డిపల్లి శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి నాయకుల సమావేశానికి రాష్ట్ర యూత్ గౌరవ అధ్యక్షులు సంగెపు ఎల్లన్న, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి తిరుపతి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ 23 శాతం రిజర్వేషన్ ఉన్నప్పుడు 7 శాతం ఉన్న బీసీ ఏ కు 42 శాతం పెంచే ఎన్నికలకు పోవాలని బీసీ ఏ రిజర్వేషన్ 14 శాతం పెంచి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఏబిడిఇ పరంగా రిజర్వేషన్ పెంచుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సర్పంచ్,5773 ఉండగా 808 ఎంపిటిసి, 565ఉండగా 79 జడ్పీటీసీ బీసీ ఏ కు సీట్లు కేటాయింపు జరగాలని వారన్నారు. రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి తిరుపతి మాట్లాడుతూ గంపగుత్తగా బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తే అణగారిన వర్గాలు నష్టపోతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏబిడిఇ పరంగా రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. జిల్లా గం.లు చాకిరేవులో పనిచేస్తున్నప్పటికీ ఎందుకు కార్మికులుగా గుర్తించడం లేదో ప్రభుత్వం చెప్పాలని ఆయన అన్నారు.కాబట్టి తక్షణమే కార్మికులుగా గుర్తించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు కంచర్ల కొమురయ్య , జిల్లా ఉపాధ్యక్షులు కోలిపాక రమేష్ జిల్లా కార్యదర్శి తాడూరి శంకర్, ఓరుగంటి ఎల్లయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి రాసమల్ల కుమార్, జిల్లా కోశాధికారి నస్పూరి చంద్రమౌళి, పారెపల్లి మల్లయ్య, మొగుల్ల రాజయ్య, గంగిపల్లి ఎల్లయ్య, పస్పునూటి కుమారస్వామి, గుమ్మడి అంకుశ్, ముప్పు రాజమల్లు, అన్నారపు శంకరయ్య తదితరులు పాల్గొన్నాచరు

## శిల్పారామం లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్ ఉత్సవ్ మేళా..

మాదాపూర్ ప్రభాత సూర్య : శిల్పారామం మాదాపూర్ లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందడిగా సాగుతుంది .ఇండస్ట్రియల్ ఎక్స్టెన్షన్ కాటేజీ , గవర్నమెంట్ అఫ్ గుజరాత్ గుజరాత్ రాష్ట్రం నుండి విచ్చేసిన 80 చేనేత హస్త కళాకారులూ చేనేత హస్తకళా కళాకారులు తమ ఉత్పత్తులను సందర్శకుల కోసం అందుబాటులో ఉంచారు. అద్దాల సంచులు, బట్టలు, చీరలు, కాచ్వర్క్ చేసిన చీరలు, డ్రెస్ మెటీరియల్స్, చెక్క తో తయారు చేసిన గృహాలంకారాలు, మడ్ మిర్రర్ వర్క్, పటోళ్ల చీరలు, తంగలియా చీరలు, చున్నీలు, బ్లాక్ ప్రింటింగ్ మెటీరియల్స్ సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. . చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి జయలక్ష్మినారాయణన్ స్కూల్ అఫ్ డాన్స్ ఫౌండర్ శ్రీమతి జయలక్ష్మి అగ్రి బృందం "దేవయాత్ర" దేవాలయాల కథలతో తీర్థయాత్ర ప్రయాణం ని భరతనాట్య ప్రదర్శన ద్వారా కళాకారులూ కళ్ళకు



కటెటట్టు చూపించారు. "సురభి డ్రామా థియేటర్" శ్రీ సురభి జయానంద్ బృందం "మాయాబజార్" నాటకం సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నది . లక్ష్మణ కుమారుడి అల్లరి, ఘటోత్కచుడి మాయలు , శిశిరేఖ పరిణయం ప్రతి ఒక్క సన్నివేశాలు సందర్శకులను ఆకట్టుకున్నవి.

## పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్లే ఫర్ పింక్...

క్యాన్సర్ రోగుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీ ప్రారంభం..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** నగరంలోని పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం కొండాపూర్‌లోని ఎ జోన్‌లో ప్లే ఫర్ పింక్ అనే పేరుతో వినూత్నమైన బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో మొత్తం 10వేల మందికి క్యాన్సర్ పరీక్షలు చేయాలని ఈ ఏడాది




ఆరంభంలో నిర్ణయించుకోగా, ఇప్పటికి 2వేల పరీక్షలు పూర్తయ్యాయి. ఇందులో ప్రధానంగా మహిళలకు రొమ్ముక్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, క్యాన్సర్‌పై అవగాహన పెంచేందుకు ప్లే ఫర్ పింక్ అనే పేరుతో ఈ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. దీంతోపాటు క్యాన్సర్ రోగులు, వారి బంధువుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీని కూడా ప్రారంభించారు. క్యాన్సర్ రోగులకు తగిన మద్దతు లభించడం లేదు. వారికి చికిత్స గురించిన అనుమానాలున్నా, ఆర్థిక సమస్యలున్నా, లేదా భావోద్వేగపరంగా ఏమైనా మానసిక ఇబ్బందులున్నా వాటి గురించి సరిగా చెప్పేవారే ఉండట్లేదు. అందుకే హీలింగ్ ఆర్బిట్ అనేది వారందరికీ ఉమ్మడిగా ఉండే వర్చువల్ కమ్యూనిటీ. ఇది ఎంతగానో ఉపయోపడుతుంది. ఇందులో క్యాన్సర్ రోగులు, వారి బంధువులు ఎవరైనా చేరొచ్చు. వారి వారి అభిప్రాయాలు, అనుభవాలు పంచుకోవచ్చు. చికిత్స పరంగా గానీ, మానసిక పరంగా గానీ ఏమున్నా ఇందులో ఒకరితో ఒకరు చెప్పుకోవచ్చు. ఎవరికైనా ఏమైనా సాయం కావాలని ఇందులో అడిగినా అది అందించే ప్రయత్నం ఆస్పత్రి తరఫు నుంచి చేస్తారు. నాలుగు 'సి'ల ఆధారంగా క్యాన్సర్‌పై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని ఆస్పత్రి వర్గాలు భావిస్తున్నాయి. అవి.. క్లినీషియన్స్, కాలేజెస్, కార్పొరేట్, కమ్యూనిటీ. ఈ నాలుగు వర్గాలు సమాజంలోని నాలుగు ప్రధాన రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి కాబట్టి, వీళ్ల ద్వారా సమాజం నలుమూలలకు చేరుకుని అందరికీ క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలని నిర్ణయించారు. అందుకోసం ప్లే ఫర్ పింక్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ నాలుగు రంగాల ప్రముఖులనే ఎంచుకున్నారు. క్లినీషియన్స్ తరఫున పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎస్. రఘురామిరెడ్డి, కాలేజెస్ తరఫున ప్రజ్ఞ డిగ్రీ, పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్ చారి, కార్పొరేట్ తరఫున స్మార్ట్ ఐఎంఎస్ ఇంక్. హెచ్ఆర్ విభాగం వైస్ ప్రెసిడెంట్ చైతన్య కాంతి, కమ్యూనిటీ తరఫున అమీన్పూర్ మండల్ పద్మశాలి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి చెన్నమోహన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్లే ఫర్ పింక్ ప్రధాన ఉద్దేశమిదీ.. క్యాన్సర్ చికిత్సలను అందరికీ అందుబాటులో ఉండేలా, వీలైనంత తక్కువ ఖర్చుతో అందించేలా, అంతర్జాతీయ స్థాయి చికిత్స ప్రమాణాలు పాటించేలా చేసే ఉద్దేశంతో, దాని గురించి అందరికీ తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. పై హెల్త్ ఆస్పత్రిలో క్యాన్సర్ చికిత్సలకు సాక్ష్యాల ఆధారిత ప్రోటోకాల్స్, అత్యాధునిక టెక్నాలజీలు, రోగి ఆధారిత విధానాలు పాటిస్తున్నారు. అనుభవజ్ఞులు, నిపుణులైన ఆంకాలజిస్టులు, అత్యాధునిక సదుపాయాలు, నాణ్యమైన ఫలితాలపై దృష్టితో ప్రతి ఒక్క రోగికీ అందుబాటులోనే అంతర్జాతీయ స్థాయి క్యాన్సర్ చికిత్సలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు, భాగస్వాములు, అతిథులు అందరికీ కృతజ్ఞతలు. ప్లే ఫర్ పింక్ అనేది కేవలం ఒక క్రీడా టోర్నమెంటు మాత్రమే కాదని, క్యాన్సర్‌పై అవగాహనకు ఇదొక వేదిక అని తెలియజేసిన ప్రతి ఒక్కరికీ పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## ఈ నెల 30 న విద్య సంస్థల బందును విజయవంతం చేయండి

ఎస్ఎఫ్ఐ
పేద విద్యార్థుల జీవితాలతో
చేలగటమాడుతున్న ముఖ్యమంత్రి
పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్
మెంట్ ను వెంటనే విడుదల చేయాలి
:ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 26 :** ఈనెల 30వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బందు ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షడు ఎర్రోళ్ల మహేష్ అన్నారు. రోజు సంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారు అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు , పిజి కళాశాలలు , ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు




దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ. ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు మరియు ఇంజనీరింగ్ కళాశాలలు యూనివర్సిటీలు బందుకు పిలుపునివ్వడం జరుగుతుందని. ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ బందులో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు ప్రవీణ్ , సాయికుమార్, పవన్ , నవీన్ కుమార్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కాపు సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం..

పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,గడ్డం వివేక్ , వి హనుమంత రావులు

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్ లోని మినర్వ హోటల్లో ఆదివారం కాపు సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి , మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. కష్టపడే వ్యక్తి, ప్రజలకు సేవ చేసే నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని, కాపు సోదరులకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తారని . విద్యార్థి నాయకుల నుండి మేము ఈ స్థాయికి ఎదిగామని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని .కష్టపడి పని చేస్తే గుర్తింపు ఉంటుందని అన్నారు. కాపు సంఘం నాయకులు మిరియాల రాఘవరావు కార్పొరేషన్



ఏర్పాటు చేయాలని రాబోయే కార్పొరేటర్ ఎన్నికలలో ప్రత్యేకంగా స్థానాలు కల్పించాలని అడిగారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని కార్పొరేటర్ ఎన్నికలలో ఆకాశం కల్పిస్తామని మంత్రి అన్నారు. మంత్రి వెంకటస్వామి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందని, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం సంక్షేమ పథకాలు అమలు



చేయడం జరుగుతుందని తెలిపారు. జూబ్లీ సూపర్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవును గెలిపించాలని కోరారు. కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాఘవరావు మాట్లాడుతూ. అందరం కలిసికట్టుగా నవీన్ యాదవును గెలిపించుకుంటామని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఏడు డివిజన్లో కాపులు ఉన్నారని అందర్నీ కలుపుకుంటూ పార్టీ జెండాను ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో యువ నాయకుడు మిరియాలప్రితం, పార్టీ సీనియర్ నాయకులు గాలి అనిల్, శ్రీరామ్, రమేష్ నాయుడు, శ్యామ్, కొండాపూర్ కాపు సంఘం అధ్యక్షులు కత్తుల శివకుమార్ కాపు సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ సీజ్...

విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న అధికారులు.....




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**శేరిలింగంపల్లిలోని శ్రీ చైతన్య స్కూల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు అకస్మాత్తుగా సీజ్ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆగ్రహం చెలరేగింది. వారం రోజులుగా పాఠశాల మూసివేయబడటంతో వెయ్యి మందికి పైగా విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో స్కూల్‌ను మూసివేయడం పిల్లల భవిష్యత్తుతో ఆటలు ఆడటమే అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. వారి వాదన ప్రకారం ఈ భవనం తొమ్మిది సంవత్సరాలుగా అదే ప్రాంగణంలో పాఠశాలగా నడుస్తోంది. ఇంతకాలం ఎటువంటి అభ్యంతరాలు లేకుండా కొనసాగుతుండగా ఒక్కసారిగా సీజ్ చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. "భవనంలో లోపాలున్నాయని చెప్పి సీజ్ చేస్తే, శేరిలింగంపల్లిలోని 90 శాతం ప్రైవేట్ స్కూల్స్ కూడా మూసివేయాల్సిందే కదా? మరి ఎందుకు ఒక్క శ్రీ చైతన్య స్కూల్‌నే టార్గెట్ చేస్తున్నారు?" అని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. ....సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి చెప్పాలి.....ఈ నిర్ణయం మీదె అయితే ఆధారం ఏమిటి? లేకపోతే పూర్తి సమాచారం లేకుండానే సంతకం చేశారా? పిల్లల చదువులు ఆగిపోతే బాధ్యత ఎవరిది?" అని వారు ప్రశ్నించారు. అకాడమిక్ ఇయర్ మధ్యలో స్కూల్‌ను సీజ్ చేయడం పరిపాలనా నిర్లక్ష్యం కాదు, నేరమని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "భవనంలో లోపాలు ఉన్నా వేసవి సెలవుల్లో సరిచేయమని సూచించవచ్చు. కానీ ఇప్పుడు ఈ సమయానికి సీజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు రోడ్డుపాలవుతోంది" అని పేర్కొన్నారు. "ఇలా విద్యార్థులపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే అధికారులను క్షమించం. సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి గారు వెంటనే జోక్యం చేసుకుని సీజ్ ఆర్డర్‌ను రద్దు చేయాలి. లేకపోతే తల్లిదండ్రులం అందరం ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాం" అని హెచ్చరించారు. సీజ్ ఆదేశాలను వెంటనే ఉపసంహరించి, తరగతులు తక్షణమే పునఃప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి, తల్లిదండ్రులతో చర్చించి సమయానుకూల పరిష్కారం చూపాలని కోరారు. "ప్రశాంతి గారూ, అక్రమ నిర్మాణాలపై చూపే కఠినత్వం విద్యార్థులపై చూపొద్దు. స్కూల్ భవనం కూలిపోలేదు, కానీ మీ నిర్లక్ష్యంతో పిల్లల ఆశలు మాత్రం కూలిపోతున్నాయి. పిల్లల భవిష్యత్తును అధికారుల అజాగ్రత్తకు బలిచేయొద్దు వెంటనే చర్య తీసుకోవాలని తల్లిదండ్రులు కోరారు..

## నేడు ఈరన్ శారద దశదినకర్మ....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ కు చెందిన ఈరన్ శారద గారి అను వ్యక్తి 19-10-2025 నాడు మరణించారు. కాగా నేడు తేదీ 27-10-2025 సోమవారం నాడు మధ్యాహ్నం 12:30 నీ "ల కు తాను దశదినకర్మ కార్యక్రమాన్ని మాదాపూర్ లో నీ మా గృహ స్థలం నందు కార్యస్థలం జరుగుతుందని ఈరన్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తెలిపారు.

# బుక్కా సత్యనారాయణ కు తెలుగు మాతృశ్రీ సేవ జాతీయ పురస్కారం ప్రధానం

**ఖమ్మం(సూర్య ప్రతినిది)** ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయము లో జాతీయ కవి సమ్మేళనం తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు తెలుగు భాష కల్చరల్ అసోసియేషన్ అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభలో రచయిత్రి అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ధనసి ఉషారాణి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం వి రత్నం అంతర్జాతీయ తెలుగు కళరత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో తెలుగు మాతృశ్రీ సేవ జాతీయ పురస్కారాలు అందజేశారు. ఈ పురస్కారం ఖమ్మం ప్రముఖ కవి రచయిత నంది అవార్డు గ్రహీత సామాజిక సేవకులు డాక్టర్ బుక్కా సత్యనారాయణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి చేతుల మీదుగా శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వికాస వేదిక సాహితీ సంస్థ లెనిన్ శ్రీనివాస్ ప్రముఖ రచయిత్రి ఉరిమల సునంద చేబ్రోలు రామకోటేశ్వరరావు వారి చేతుల మీదుగా వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ కవి బుక్కా



సత్యనారాయణ కరోనా సమయంలో మృతిచెందిన వారిని ఖననం చేయుట చికిత్స పొందుతున్న వారికి అండగా ఉండి వైద్య సదుపాయాలు ఇప్పించడం కరోనా పరిస్థితిలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలలో విరివిగా పాల్గొని మరియు అనాధలకు అన్నదానం వివిధ సేవా రంగాలలో సేవలందించడం మానవత్వం గల వ్యక్తిగా సమాజానికి తన సేవలు అందించి ఇప్పుడు నంది అవార్డు డాక్టరేట్ తెలుగు మాతృశ్రీ సేవ జాతీయ పురస్కారం అవార్డు ఇలా ఎన్నో పెద్దల సమక్షంలో సాహితీ పురస్కారాలు, అందుకోవటం నిజంగా గర్వించదగ్గ విషయమని ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## కార్యకర్త కుమార్తె పెళ్లికి అన్నీ తానై నిలిచిన

మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 26( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త, పార్టీకి అనేక ఏళ్లుగా సేవలందిస్తున్న పేరె రమేష్ కుమార్తె వివాహానికి అన్ని తానై అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, వివాహ ఏర్పాట్లు,అతిథుల ఆతిథ్యం,వేదిక అలంకరణ వంటి అన్ని అంశాలను స్వయంగా పర్యవేక్షించి,ఏర్పాటు చేయించాడు. వివాహ వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్. పెళ్లి వేడుకకు హాజరైన స్థానిక నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సహాయస్ఫూర్తిని ప్రశంసించారు.పేరె రమేష్ కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## ముదిరాజులపై భంగపాటును సహించం

ముదిరాజ్ ల హక్కుల సాధనకు

నిరంతర ఉద్యమం జాతి అభ్యున్నతే ధ్యేయం

బి ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు లల్లు ముదిరాజ్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26 (ప్రభాత సూర్య) :**ముదిరాజులపై భంగపాటును సహించమని, ఆత్మగౌరానికి దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే తిరిగి బుద్ధి చెప్పాల్సి ఉంటుందని, అది మంత్రులైన ఇతర కుల సంఘాల పెద్దలైన మర్యాద ఇచ్చిపుచ్చుకోవాలని, రాష్ట్రంలో మెజార్టీగా ఉన్న ముదిరాజుల హక్కుల సాధనకు నిరంతర ఉద్యమం చేయడం తమ కర్తవ్యం మనీ, జాతి అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతామని, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు లల్లు ముదిరాజ్ పైల్వాన్ ఆదివారం స్పష్టం చేశారు. బి సి డి నుండి ఏలోకి మార్చే వరకు తమ పోరాటం ఉంటుందని, దీనివల్ల ముదిరాజు యువత ఉద్యోగ ,ఉపాధి ,రక్షణ ,విద్య ,ఆర్థిక స్వాలంబనను కోల్పోతున్నారని సాధన దిశగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. పళ్ళ తోటలో మత్స్య సంపద సౌకర్యాలకు రుణాలు వస్తువులను, సబ్సిడీల కింద తమ కులస్తులకు అందించాలని దానికోసం మంత్రి శ్రీహరి ద్వారా విన్నవించనున్నట్లు లల్లు చెప్పారు. హక్కుల సాధన కోసం చిత్తశుద్ధితో ముందు కదులుతామని ముదిరాజ్ కులస్తులు సైతం సంఘటితంగా తమతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేతపై హర్షం

కాంగ్రెస్ నాయకులు గౌని యుగేందర్ రెడ్డి

**పెబ్బేరు అక్టోబర్26 ప్రభాత సూర్య** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ముగ్గురు పిల్లల నిబంధనలను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల కాంగ్రెస్ నాయకులు గౌని యుగేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఈ నిబంధనను ఎత్తివేయడానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమని,జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న ఎంతోమందికి అవకాశం లభిస్తుందని అన్నారు. ఇలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం కాంగ్రెస్ కే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన సంగతి తెలిసిందే.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా 42 రిజర్వేషన్ బిల్లును ఆమోదించి త్వరగా ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో బిజెపికి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.



## మిత్రుడి కుటుంబానికి 58.500 రూ ఆర్థిక సాయం



**పెబ్బేరు అక్టోబర్ 26 ప్రభాత సూర్య** తమతో పాటు చదువుకున్న బాల్యస్నేహితుడి కుటుంబసభ్యులకు 2002-2003 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు సోమవారం రూ.58వేల500 సాయం అందజేశారు. పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామానికి చెందిన విష్ణు పెబ్బేరు పట్టణంలోని జెడ్పీ పాఠశాలలో చదువుకున్నాడు.విష్ణు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మాతోపాటు చదువుకున్న మిత్రుడు అకాల మరణం పొందడంతో అ కుటుంబానికి అండగా నిలబడాలని ఈ సందర్భంగా వారు రూ.58వేల500 రూపాయలను మృతుడి భార్యకు ఆర్థిక సాయం అందజేశారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమతో పాటు చదివిన స్నేహితులకు ఏ ఇబ్బందులు వచ్చినా తాము ఆదుకుంటామని తెలిపారు. గతంలో తోటి మిత్రులకు చాలమందికి ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు. మృతుడి భార్య మాట్లాడుతూ తన భర్త స్నేహితులు మా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం ద్వారా మాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చిందని కన్నీళ్ళతో వారికి కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో దస్తగిరి, మహేష్, శివ నారాయణ, గోవిందు, ఎండి ఖాజా, బంగారు రవి, సురేష్, తిరుపతి, శివరాం, ఆంజనేయులు, మంగలి రఘు, శేఖర్, నాగరాజు, పరుశరాముడు, కిషోర్ పాల్గొన్నారు

# నెల నెల వెన్నెల తో కళలు ప్రోత్సాహం అభినందనీయం



ఖమ్మం ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ

**ఖమ్మం(సూర్య ప్రతినిధి)** నెల నెల వెన్నెల తో కళలు కళాకారుల ప్రోత్సాహం అభినందనీయమని ఖమ్మం ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ అన్నారు. ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన నెల నెల వెన్నెల కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంటపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నెల నెల వెన్నెల నిర్వహిస్తున్న నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ లండన్ లో ఒక ధియేటర్ లో ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒక నాటకం కొన్ని సంవత్సరాలుగా అనేక వేల ప్రదర్శనలు నేటికీ ఏ సినిమా కూడా ఆడనంత అద్భుతమైన ప్రజాధరణతో కొనసాగుతుంది అది కూడా డబ్బులు పెట్టి టికెట్లు కొని ఆదరిస్తున్నారు. అలాగే మన ఖమ్మంలో కూడా ఈ నెల నెల వెన్నెలను టికెట్లు పెట్టి



కాకపోయినా ఇంతగా ఆదరిస్తున్న ప్రేక్షకులను అభినందించారు.ఇలాగే సంవత్సరాల తరబడి ఖమ్మం ప్రేక్షకులకు కనువిందు చేయాలని అభిలాషించారు.ఆత్మీయ అతిథిగా విచ్చేసిన డిపిసిరావు మాట్లాడుతూ నేడు సమాజంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని ఈ పరిస్థితుల్లో మానసిక అవిటితనం వైపుగా ప్రయాణం సాగుతుంది దీనికి అనేక కారణాలు ఉన్న ఈ పరిస్థితులకు సరైన వైద్యం నాటక రంగం మాత్రమేనని అటువంటి నాటక రంగాన్ని బ్రతికిస్తున్న వెన్నెల నిర్వాహకులకు ఆదరిస్తున్న ప్రేక్షక దేవుళ్లకు అభివాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరో ఆత్మీయ అతిథి సోమ నరసింహారావు నిర్వాహకులు అన్నా బత్తుల సుబ్రమణ్య కుమార్ మోటమర్రి జగన్మోహన్రావు డాక్టర్ నాగబత్తిని రవి డాక్టర్ వేల్పుల విజేత వేముల సదానంద్ నామ లక్ష్మీనారాయణ యాంకర్ రవీందర్ నందిగామ కృష్ణ మారుతి కొండలరావు వీరబాబు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ మోడల్ దేశానికే ఆదర్శం

నేను  నా పిల్లలు ప్రభుత్వ బడిలోనే  చదువుకున్నాం.
:కేరళ ఎంపీ శివ దాసన్





**ప్రబాద సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 26:** కేరళ వామపక్ష ప్రభుత్వం విద్య వైద్య సంస్థలను ప్రభుత్వరంగంలోనే నిర్వహిస్తూ  పేద ప్రజలకు అందుబాటులో ఉంచుతుందని కేరళ వామపక్ష ప్రభుత్వ ప్రత్యమ్నాయ విధానాలు దేశానికే ఆదర్శమని  కేరళ పార్లమెంట్ సభ్యులు శివదాసన్ అన్నారు .ఆదివారం ఉదయం బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ వాకర్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో వాకర్స్ తో ఇంట్రాక్టివ్ సమావేశం జరిగింది. వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ పివి నిరంజన్ రెడ్డి అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేరళ పార్లమెంటు సభ్యుడు ఎంపీ శివదాసన్, శాసనసభ్యురాలు శాంతా కుమారి, డీకే మురళి రాజగోపాల్ వాకర్స్ తో వాకింగ్ చేసిన అనంతరం జరిగిన మీటింగ్ లో  మాట్లాడారు. ఎంపీ శివదాసన్ మాట్లాడుతూ తాను ప్రాథమిక విద్య నుండి పీ హెచ్ డి  వరకు నయా పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని, ప్రస్తుతం తన పిల్లలు సైతం ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారని ఇది కేరళ వామపక్ష ప్రభుత్వం యొక్క ప్రత్యామ్నాయ విధానానికి నిదర్శనం  అన్నారు .అక్షరాస్యతలో 100% ప్రగతి సాధించిన కేరళ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కేరళ రాష్ట్రంలో ప్రతి గ్రామములో ప్రభుత్వ  పాఠశాల ,దవాఖాన,లైబ్రరీ ,పార్క్ జిమ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ వైద్యం ఆయుర్వేద వైద్యం ప్రతి పౌరుడికి ఉచితంగా అందుతుందన్నారు. తెలంగాణలో పేదల ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తే ,కేరళ ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇస్తుందన్నారు. కరోనా సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడటంలో కేరళ పౌర సమాజం వామపక్ష ప్రభుత్వానికి అండగా నిలిచిందన్నారు. శాస్త్రీయ దృక్పథం తో కరోన ను ఎదుర్కొందని చెప్పారు. నిలిచిందన్నారు. కేరళ రాష్ట్రంలో మతకలహాలకు చోటు లేదన్నారు. సంపూర్ణ మతసామరస్యతను అమలు చేస్తూ దేశ సమైక్యతకు బాసటగా నిలుస్తుందని చెప్పారు. వాకర్స్ సంఖ్యను మరింత పెంచుతూ ప్రజల ఆరోగ్యాలకు వైద్యంతో పాటు వ్యాయామం కూడా అవసరమని చెప్పారు. అనంతరం కేరళ ఎంపీ ఎమ్మెల్యే లను వాకర్స్ క్లబ్  సభ్యులు  శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ లింగా ప్రకాష్, మాజీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్  వి నాగభూషణం, పార్క్ వాకర్స్ క్లబ్ సెక్రటరీ మనోహర్ రెడ్డి, కోశాధికారి  ఎం దశరథ్, మాజీ ఏరియావైస్ ప్రెసిడెంట్ సంపత్ రెడ్డి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ సంకా మురళి కృష్ణ,మాజీ ప్రెసిడెంట్లు సలిపేల రమేష్ రెడ్డి, కందూరి కృష్ణ, శైలజ మోహన్, వర్కర్స్ క్లబ్ సభ్యులు టీ స్కైలాబ్ బాబు, నిమ్మల రాజశేఖర్, ఆర్ వెంకట్రాములు, కోట  రమేష్ కల్లూరి రమేష్,  డా.సునీల్, రత్నాకర్ రెడ్డి కె వీరయ్య, రాజేశ్వర్,జి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కుర్చీలాట!



**మంచిర్యాల :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇప్పటికే ప్రతి నియోజకవర్గంలో వర్గపోరుతో సతమతమవుతున్న ఆ పార్టీకి కాంగ్రెస్ జిల్లా కమిటీ(డీసీసీ) అధ్యక్ష పదవుల ఎంపిక కొత్త తలనొప్పిగా మారనున్నది. మంచిర్యాల జిల్లాలో 29 మంది, నిర్మల్ జిల్లాలో 17 మంది, ఆసిఫాబాద్ జిల్లాలో 32 మంది, ఆదిలాబాద్ జిల్లాలో 12మంది డీసీసీ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికార పార్టీలో డీసీసీ పదవికి గతంలో ఎన్నడూ లేనంతగా పోటీ పెరిగిన నేపథ్యంలో ఎమ్మెల్యేలు సైతం రంగ ప్రవేశం చేశారు. ఎవరికి వారు తమ వర్గానికి చెందిన నాయకుడికి అధ్యక్ష పదవి వచ్చేందుకు పట్టుబిగిస్తున్నారు. ఇటీవల అన్ని జిల్లాల్లో ఏఐసీసీ అబ్జర్వర్ల కమిటీలు పర్యటించాయి. మూడు రోజుల పాటు స్థానికంగా ఉండి పార్టీకి చెందిన ముఖ్య నాయకుల అభిప్రాయాలు సేకరించడంతో పాటు డీసీసీ రేసులో ఉన్న నాయకులను ప్రత్యక్షంగా కలిసి వారితో మాట్లాడారు. ఈ మేరకు కొన్ని పేర్లను ఫైనల్ చేసి సీల్డ్ కవర్‌లలో ఏఐసీసీకి అందజేయనున్నారు. దీంతో డీసీసీ పదవులు ఎవరిని వరిస్తాయన్నది 'హస్తం'లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**పట్టు బిగిస్తున్న నేతలు..**

పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల నియామకం చేపట్టనున్నది. దీంతో పార్టీ కోసం కష్టపడిన నాయకులు, అ సెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో పదవులు ఆశించి భంగపడిన నాయకులు దరఖాస్తులు చేసుకున్నారు. ఎవరికి వారు అధ్య క్ష పదవి తమకే వస్తుందన్న ధీమాతో ఉన్నా రు. దీంతో స్థానిక రాజకీయ ముఖ చిత్రం ఒక్కసారిగా మారిపోయింది. మంచిర్యాల జిల్లాలో మంత్రి వివేక్, ఎమ్మెల్యే పీఎస్‌ఆర్ వర్గాల మధ్య డీసీసీ ఎంపిక కోసం పోటీ నెలకొంది. పీఎస్‌ఆర్ చెన్నూర్‌కు చెందిన తన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉంటున్న నాయకుడికి డీసీసీ ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నారు. మంత్రి వివేక్ మాత్రం క్యాతన్‌పల్లికి చెందిన తన అనుచరుడు లేదా మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఓ సీనియర్ నాయకుడికి డీసీసీ కట్టబెట్టాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే పీఎస్‌ఆర్ సతీమణి సురేఖ ప్రస్తుత డీసీసీగా ఉన్న నేపథ్యంలో ఆయన వర్గానికి చెందిన నాయకుడికే పదవి ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తుంది. పైగా ఆయన ఆరోగ్యం బాగోలేకపోవడం, మంత్రి పదవి కూడా ఇవ్వనందున ఈసారైనా పీఎస్‌ఆర్ వర్గానికి ప్రియార్టీ దక్కాల్సిందే అంటూ ఆయన వర్గం నాయకులు పట్టుబడుతున్నారు. అసలు డీసీసీ సురేఖనే కొనసాగిస్తే బాగుంటుందని సైతం చెప్పుకుంటున్నారు. కానీ మంత్రి స్థాయిలో ఒత్తిడి మేరకు ఆయన వర్గానికి చెందిన నాయకులకే పదవి వచ్చే అవకాశాలున్నాయన్న ప్రచారం స్థానికంగా జరుగుతున్నది.

**ఆదిలాబాద్‌లో ఎవరికివారుగా ప్రయత్నాలు**

ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి డీసీసీ పదవి కోసం కాచుకొని కూర్చున్నారన్న చర్చ ఎప్పటి నుంచో జరుగుతుంది. కాగా ఆయనతో పాటు ఆదిలాబాద్ నుంచి పార్టీ సీనియర్ నాయకుడు కిసాన్ సెట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచ శ్రీకాంత్‌రెడ్డి సైతం రేసులో ఉన్నారు. మాజీ ఎంపీ సోయం బాపురావుతో పాటు, ఒకప్పుడు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నరేశ్ జాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి కూడా పోటీలో ఉన్నారు. కాగా, పార్టీ కోసం ముందు నుంచి కష్టపడుతున్న వారికే అవకాశం ఇస్తామని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ చెప్పారు. దీంతో బోరంచ శ్రీకాంత్‌రెడ్డి లేదా నరేశ్‌జాదవ్‌లకే పదవి దక్కచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నాయకులు ఎవరికి వారు పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

**ఆసిఫాబాద్‌లో ఐదేళ్లుగా పార్టీలో ఉన్నవారికే..!**

ఆసిఫాబాద్ జిల్లాలో తిర్యాణికి చెందిన అనిల్ గౌడ్, ఆసిఫాబాద్‌కు చెందిన బాలేశ్వర్‌గౌడ్, మసాదే చరన్, వసంత్‌ఖుమార్, రెబ్బెనకు చెందిన దుర్గం సోమయ్య, చెన్న సోమశేఖర్, జైనూర్ ఏఎంపీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రేసులో ఉన్నారు. కాగా, ప్రస్తుత డీసీసీ విశ్వప్రసాద్‌రావుకే మరోసారి అవకాశం ఇవ్వాలనే డిమాండ్ ఇక్కడ వినిపిస్తున్నది. కొత్తగా చాన్స్ ఇవ్వాల్సి వస్తే ఆ పదవికి వారు ఏ మేరకు న్యాయం చేస్తారన్న ఆలోచన అధిష్టానం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరుకుంటున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి శ్యామ్‌నాయక్‌కు డీసీసీ బాధ్యతలు అప్పగించాలని ఓ వర్గం కోరుకున్నప్పటికీ జిల్లా పార్టీలో ఐదేళ్లుగా ఉన్న వారికే అవకాశం ఇవ్వాలనే నిబంధనతో ఆయన్ని పక్కనే పెట్టే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**నిర్మల్‌లో ఎవరికో..**

నిర్మల్ జిల్లాలో ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, సారంగాపూర్ మాజీ జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఖానాపూర్‌కు చెందిన దయానంద్, భైంసా పట్టణానికి ఆనందరావు పటేల్‌ల పేర్లు డీసీసీ రేసులో ప్రధానంగా వినిపిస్తున్నాయి. ముందు నుంచి జిల్లాలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీహరిరావుకే డీసీసీ ఇవ్వాలనే డిమాండ్ స్థానికంగా వినిపిస్తున్నది. ఆయన నిర్మల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నేపథ్యంలో పార్టీలో సీనియర్లుగా ఉన్న వేరే నాయకులకు అవకాశం ఇవ్వాలన్న వాదన సైతం తెరపైకి వచ్చింది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకే ఈ బాధ్యతలు సైతం అప్పగించాలని ఓ వర్గం కోరుకుంటుంది.

**ఎవరిని వరించేనో..**

తీవ్రమైన పోటీ నేపథ్యంలో డీసీసీ అధ్యక్ష పదవులు ఎవరిని వరిస్తాయోనన్న ఉత్కంఠ నెలకొంది. ఓ వర్గానికి చెందిన నాయకుడికి ఇస్తే, మరో వర్గానికి దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఈ మేరకు కాం గ్రెస్ పార్టీ ఎలా ముందుకు వెళ్తుందన్నది ఆసక్తిగా మా రింది. పదవి ఆశించి భంగపడిన నేతలను బుజ్జగిం చడంపై పార్టీ దృష్టిసారించనున్నట్లు సమాచారం. పదవి ఎవరికి వచ్చినా అంతా కలిసి పని చేసేలా సయోధ్య కుదర్చాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జి మంత్రులు, మంత్రులను ఆదేశించినట్లు తెలిసింది. డీసీసీ చైర్మన్ పదవి కోసం దరఖాస్తు చేసుకున్న నాయకులు పైరవీలు సైతం గట్టిగానే చేస్తున్నారన్న ప్రచారం జరుగుతున్నది.

సన్నిహిత ఎమ్మెల్యేలు, మంత్రులను కలుసుకొని డీసీసీ పదవి దక్కించుకునే పనుల్లో ఆశావాహులు ఉన్నట్లు తెలుస్తున్నది. కాగా, ఏఐసీసీ డీసీసీ అధ్యక్షుల నియామకం చేయనున్నది. ఈ మేరకు అన్ని జిల్లాల నుంచి అబ్జర్వర్ల కమిటీలో సీల్డ్ కవర్‌లలో జిల్లాకు నాలుగు నుంచి ఆరు పేర్లను అదిష్టానానికి ప్రతిపాదించనున్నాయి. తుది నిర్ణయం అధిష్టానం తీసుకోనున్నది. ఈ నెలాఖరుగా డీసీసీపై ప్రకటనలు వచ్చే అవకాశాలుండడంతో ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే వర్గపోరు తారాస్థాయికి చేరిన నేపథ్యంలో డీసీసీ పదవులు పార్టీలో కొత్త గొడవలు తీసుకువస్తాయా వర్గపోరుకు మరింత ఆజ్యం పోస్తాయా లేకపోతే అందరికీ ఆమోదయోగ్యంగానే ఉంటాయా అన్నది ఆసక్తిగా మారింది.

# ఓటమి భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలు

## తెలంగాణ రక్షణ సమితి ( డెమోక్రటిక్ ) నాయకుల ఆరోపణ

**కోల్ :** ఓటమి భయంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అప్రజాస్వామిక పద్ధతిలోనైనా గెలవాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందనీ, అందులో భాగంగానే తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రటిక్) అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురి చేశారని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తోడేటి శంకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు డా, వాసంపల్లి ఆనందబాబు ఆరోపించారు. ఈమేరకు ఆదివారం గోదావరిఖనిలో విలేకరులతో మాట్లాడారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అనేక కుట్రలకు తెరలేపుతుందనీ, అధికారంను దుర్వినియోగం చేస్తూ ప్రత్యర్థులను తప్పించేందుకు తప్పుడు మార్గాలను ఎంచుకుంటుందని ఆరోపించారు. ప్రత్యర్థులను రాజకీయంగా ఎదుర్కొనలేక ప్రజల చేతిలో చిత్తుగా ఓడిపోతారని గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వం నీచ రాజకీయాలకు పాల్పడటం శోచనీయమన్నారు. టీఆర్ఎస్ డెమొక్రటిక్ అభ్యర్థిగా దళిత మాదిగ సామాజిక వర్గంకు చెందిన కంచర్ల మంజూషను పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ అభ్యర్థిగా నిలబెడితే ప్రభుత్వం దురుద్దేశంతో నామినేషన్ తిరస్కరణ అయ్యేలా కుట్రలకు పాల్పడిందని ఆరోపించారు.



అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా అమలు చేయలేదనీ, దీనితో ప్రజలు తప్పకుండా కాంగ్రెస్ ను ఓడిస్తారన్న నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఈదునూరి నర్సింగ్, తోడేటి స్వరూప, కనుకుంట్ల రమేశ్, జయపాల్ గౌడ్, నీలం భిక్షపతి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్

-మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి



**ఖమ్మం(సూర్య ప్రతినిది)** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్  జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ తో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. వారితో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి  పాల్గొన్నారు.యూసఫ్ గూడా డివిజన్ కృష్ణ నగర్ ఎల్ఎన్ నగర్ నందు ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అబద్దపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీకి ఓటేసి ప్రజలు మోసపోయారని అన్నారు.మహిళకు 2500,పెంక్షన్ 4000 తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టిందని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి వారికి సైతం మొండి చేయి చూపించిదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన పథకాలు మాగంటి గోపినాథ్ గారు చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించారు.కాంగ్రెస్ కు ఓటేస్తే రౌడీలు పెత్తనం చెలయిస్తారని ప్రజలు ఆ తప్పు చేయవద్దని మాగంటి సునీత గోపినాథ్ ని గెలిపించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని గోపినాథ్  రుణం తీర్చుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు.

# పురపాలికలకు నిధుల వరద

**ఖమ్మం :** రాష్ట్రంలోని పట్టణాలు, నగరాల రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. నిధుల లేమితో స్తంభించిన అభివృద్ధికి తిరిగి ఊపందుకునేలా ప్రత్యేక నిధులను మంజూరు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన ప్రకటనకు అనుగుణంగా తక్షణమే నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నగరాలు, పట్టణాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయగా, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిసింది. ఈమేరకు రెండు నెలల క్రితమే ప్రభుత్వం ప్రతిపాదనలు స్వీకరించగా వాటికి మరికొంత మొత్తాన్ని కలిపి నిధులు కేటాయించేలా ప్రభుత్వం సీడీఏఎంకు సూచించినట్లు సమాచారం.

**కేఎంసీకి రూ.50 కోట్లు**

ఖమ్మం నగర పాలక సంస్థ నుంచి రూ.40 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలను అధికారులు పంపించారు. కానీ రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లకు ఒకే రకంగా నిధులు ఇవ్వాలనే ప్రభుత్వ సూచనలతో కేఎంసీకి రూ.50 కోట్లు కేటాయించినటుల్ సమాచారం. ఈ నిధులతో కార్పొరేషన్ పరిధిలో పెండింగ్ ఉన్న డ్రెయినేజీలు, రోడ్లు, కూడళ్ల సుందరీకరణ వంటి పనులు చేపడుతారు.

**కొత్త పట్టణాలకే సింహభాగం**

నిధుల కేటాయింపులో భాంగా ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతాలపై ప్రధాన దృష్టి సారించింది. ఈక్రమంలోనే కొన్ని పురపాలక సంస్థలకు తక్షణమే నిధులను మంజూరు చేస్తూ జీఓలు విడుదలయ్యాయి. జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీకి ఏకంగా రూ.15 కోట్లు మంజూరు చేయడం విశే షం. ఈ నిధులను పార్కులు, అంతర్గత రోడ్లు, డ్రెయినేజీల వ్యవస్థ బలోపేతంతో పాటు విలీన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి వినియోగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**నేరుగా అనుమతులు**

అభివృద్ధి పనుల కోసం మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుండి పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో పరిశీలించి నేరుగా పరిపాలనా అనుమతులు ఇవ్వనుంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు స్థానిక పాలకవర్గాల నుండే అనుమతులు తీసుకుంటుంటారు. కానీ ఇప్పుడు పాలకవర్గాలు, ప్రత్యేక అధికారులతో సంబంధం లేకుండానే ప్రభుత్వమే నేరుగా పనులు అనుమతి ఇవ్వనున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది. అంతేకాక పనులు పూర్తయిన వెంటనే నిధులు మంజూరు చేస్తారని సమాచారం.

**రెండు రోజుల్లో....**

జిల్లాలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఏదులాపురం, మధిర, సత్తుపల్లి, వైరా, కల్లూరు మున్సిపాలిటీలు ఉన్నాయి. అయితే ప్రభుత్వం ఏదులాపురం మున్సిపాలిటీకే రూ.15 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేఎంసీకి రూ.50కోట్లు కేటాయించినట్లు చెబుతున్నా ఉత్తర్వులు రాలేదు. మిగతా మున్సిపాలిటీలకు సంబంధించి కూడా ఉత్తర్వులు వెలువడలేదు. అయితే, కేఎంసీతో పాటు ఆయా మున్సిపాలిటీల నుండి మరికొన్ని పనులకు ప్రతిపాదనలు పంపిస్తే నిధుల కేటాయింపు ఉత్తర్వులు జారీ అవుతాయని, ఇదంతా రెండు, మూడు రోజుల్లో పూర్తవుతుందని మున్సిపల్ అధికారుల్లో చర్చ జరుగుతోంది.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

## పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కర్రు సురేష్

**పెద్దపల్లి :** జిల్లా సబ్ రిజిస్ట్రార్‌ను మోసం చేసి పీఆర్‌టీయూ (టీఎస్) హౌసింగ్ బోర్డు సొసైటీకి చెందిన ఓపెన్ ప్లాట్లను అక్రమంగా బయట వ్యక్తులకు విక్రయించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అవినీతిపై విచారణ జరిపించాలని పీఆర్‌టీయూ తెలంగాణ ప్రెసిడెంట్, కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్ డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021లో ఉపాధ్యాయ సంఘ సొసైటీ ఓపెన్ ప్లాట్ల అమ్మకంలో శ్రీపాల్ రెడ్డి బూటకపు తీర్మానాలు చేసి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జాలి మహేందర్ రెడ్డి, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కమలాకరరావు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్రావు సంతకాలను ఫోర్జరీ చేశారని ఆరోపించారు. బాధ్యతాయుత పదవిలో ఉండి నీచపనులు చేయడం సభ్య సమాజానికి అవమానకరమన్నారు. ఇలాంటి అవినీతిపరులకు చట్టసభల్లో కొనసాగే అర్హతలేదని పేర్కొన్నారు. సంఘ నాయకుల అక్రమాలను ఎండగడుతున్న వారిని క్రమశిక్షణ చర్యల పేరుతో తొలగిస్తూ, అక్రమ నియామకాలతో సంఘ నియమావళిని తుంగలో తొక్కుతున్నారని దుయ్యబట్టారు. 2019 నుంచి సంఘ బైలా, నూతన మేనేజిమెంటు కమిటీ అప్రూవల్ కాలేదని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనధికార వ్యక్తులుగానే పరిగణించబడతారని స్పష్టం చేశారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల అసమర్థత, అవగాహనలోపం, తీవ్ర నిర్లక్ష్యం వలన సంఘ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వం రద్దయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమాలపై కమిషనర్ అండ్ ఐజీ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకి, జీఏడీకి ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. ఒంటెద్దు పోకడలతో వెళుతూ సంఘానికి నష్టం జరిగేతే, పోరాటాన్ని తీవ్రతరం చేసి త్వరలోనే పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర సంఘం అన్ని జిల్లా శాఖలకు ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర సంఘాన్ని స్వాధీనం చేసుకుటామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు బొంతల సతీష్, బాబు, వంతడుపుల రఘు, సత్యనారాయణ, కుంట రామన్న, మోగురం సుధాకర్, శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమౌళి, రఘుబాబు, శ్రీనివాస్ రెడ్డి, ఆడెపు రవి, నాగరాజు, కిష్టయ్య, మల్లేశ్,

# ఎమ్మెల్యేలకూ డీసీసీ పదవులు

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. ఈ అంశంపై అధిష్టానానికి వివరణ ఇచ్చినట్టు తెలిపారు. ఎంతటివారైనా పార్టీకి లోబడి ఉండాల్సిందేనని అన్నారు. గీత దాటితే తనతోసహా ఎవరైనా అధిష్టానం నిఘాలో ఉంటారని పేర్కొన్నారు. గోడలకు కూడా చెవులుంటాయనే విషయాన్ని గ్రహించి నేతలు జాగ్రత్తగా మాట్లాలని హితవు పలికారు. 'మంత్రుల మధ్య విభేదాలపై అధిష్టానం సీఎం రేవంత్‌రెడ్డిని అడిగారో లేదో నాకు తెలియదు. నన్ను మాత్రం అడిగారు. ఆ పంచాయితీ ముగిసిన అధ్యాయం. కొండా సురేఖ కూతురు అలా మాట్లాడాల్సింది కాదు. ఆమె పార్టీ వ్యక్తి కాదు. ఈ అంశంపై కొండా సురేఖను పిలిచి మాట్లాడి మందలించాం. మంత్రులు పొన్నం ప్రభాకర‌గౌడ్, అడ్లూరి లక్ష్మణ్‌గౌడ్‌లు స్నేహితులు. కానీ, వారి మధ్య తలెత్తిన వివాదంతో బయట రాంగ్ మెస్సేజ్ వెళ్లింది. నాతో సహా ఎవరికైనా పార్టీనే సుప్రీం. పార్టీ నియమావళికి లోబడి పనిచేయాల్సిందే'అని స్పష్టంచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్‌దేనని ధీమా వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు ఇద్దరు భార్యలున్నారనే విషయం మీడియా ద్వారానే తనకు తెలిసిందని చెప్పారు. అది వారి వ్యక్తిగతమని పేర్కొన్నారు.

**ఓట్ చోరీకి హైదరాబాద్‌లోనే బీజం..**

బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో 40 నుంచి 50 లక్షుల ఓట్లు తొలగించారని మహేశ్‌కుమార్ ఆరోపించారు. ఓట్ చోరీకి మొదట హైదరాబాద్‌లోనే బీజం పడిందని అన్నారు. కులం మతం పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని విమర్శించారు. ఉద్యమ నాయయుకుడిగా కేసీఆర్‌ను తాను గౌరవిస్తానని చెప్పారు. 'ఉద్యమంలో ఆయన ముందుండి పోరాటం చేశారు. కానీ, ఆయన పదేళ్ల పరిపాలన గాడి తప్పింది. కల్వకుంట్ల కవిత పాదయాత్రను స్వాగతిస్తున్నాం. ప్రజా క్షేత్రంలో పాదయాత్రలు మంచిదే. ఆమె మొత్తం వాస్తవాలు మాట్లాడినప్పుడు గౌరవిస్తాం'అని పేర్కొన్నారు. తెలంగాణకు కేంద్రం నుంచి సహకారం లేదని తెలిపారు. మెట్రో, మూసీ ప్రక్షాళన విషయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి బాధ్యత లేదా? అని ప్రశ్నించారు.

# పాడి, మత్స్యరంగాలకూ బీమా

హైదరాబాద్

దేశవ్యాప్తంగా వాతావరణ ఆధారిత బీమా పథకాన్ని విస్తరించేందుకు కేంద్రం సన్నాహాలు చేపట్టింది. ప్రస్తుతం పంటలకే బీమా అమలుచేస్తుండగా... కొత్తగా పాడి, మత్స్య రంగాలకు వర్తింపజేసేందుకు సిద్ధమవుతోంది. మార్గదర్శకాలు రూపొందించాలని జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు(నాబార్డు)ను ఆదేశించింది. దీనికి అనుగుణంగా నాబార్డు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత వ్యవసాయ బీమా సంస్థ(ఏఐసీఐ)తో సంప్రదింపులు జరుపుతోంది. దేశంలో ప్రస్తుతం రైతుల ప్రయోజనార్థం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత బీమా, కొబ్బరి-తాటి బీమా, పైలట్ యూనిఫైడ్ ప్యాకేజీ బీమా పథకాలను ఏఐసీఐ అమలు చేస్తోంది. వర్షపాతం, అధిక ఉష్ణోగ్రత, తేమ, మంచు, వడగళ్లు, వడగాలుల వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల పంట నష్టం జరిగితే వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ద్వారా వారికి సాయం అందుతోంది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ గణాంకాల ప్రకారం 2024లో వానాకాలం, యాసంగిలో కలిపి 22.95 లక్షల హెక్టార్లకు ఈ బీమా సాయం అందింది. 2025 వానాకాలం సీజన్‌కు సంబంధించి ఇప్పటివరకు 14.81 లక్షల ఎకరాల సాయం కోసం దరఖాస్తులు అందాయి. దేశంలో వాతావరణ మార్పుల కారణంగా నష్టాలు పెరుగుతున్న తరుణంలో ఈ పథకానికి స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం వాతావరణ బీమా విస్తరణపై దృష్టి సారించింది.

**నష్టాలు పెరుగుతున్న నేపథ్యంలో...**

వేడి, చలి, తేమ ఇలా ఉష్ణోగ్రతల్లో మార్పుల కారణంగా పాల దిగుబడి తగ్గి రైతులు నష్టపోతున్నారు.



భారీ వర్షాలు, వరదలు, వర్షాభావ పరిస్థితులు ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. చేపలు, రొయ్యల ఉత్పత్తిదారులు నష్టపోతున్నారు. వాతావరణ ఆధారిత బీమా పథకాన్ని ఆయా రంగాలకు వర్తింపజేయడంతో అలాంటి వారికి మేలు జరుగుతుందని కేంద్రం భావిస్తోంది.

**రైతు ఉత్పత్తి సంఘాలకు...**

దేశంలో రైతు ఉత్పత్తి సంఘాల వ్యవస్థ(ఎఫ్‌పీవో) అభివృద్ధి చెందుతోంది. దేశంలో ప్రస్తుతం పది వేలకుపైగా ఎఫ్‌పీవోలున్నాయి. ఆ సంఘాల ఆధ్వర్యంలో సామూహిక సేద్యం, విత్తనోత్పత్తి సాగుతోంది. వీటిని యూనిట్లుగా పరిగణించి బీమా పథకం అమలు చేయాలని నాబార్డు సిఫార్సు చేసింది.

**నాబార్డు సిఫారసులు ఇలా...**

వాతావరణ ఆధారిత బీమా సాయం పంపిణీలో ప్రస్తుతం జాప్యం జరుగుతోంది. పాడి, ఆక్వా రంగాలకు సత్వర సాయం అందించాల్సి ఉన్నందున క్లెయిమ్‌ల సత్వర పరిష్కారం ద్వారా సాయం అందించేందుకు వీలుగా పథకంలో మార్పులు చేయాలని నాబార్డు సూచించింది.

వాతావరణ మార్పుల వల్ల పంటలు నష్టపోతున్న రైతులకు బీమా రుణ సాయం అందించేందుకు ఖేత్ స్కోర్ విధానాన్ని ఉపయోగించాలని నాబార్డు కోరింది. పంట నష్టపోయే రైతుల వివరాలన్నింటినీ ఖేత్‌స్కోర్‌లో నమోదుచేసిన అనంతరం... సంబంధిత సమాచారాన్ని బీమా సంస్థ బ్యాంకులకు పంపుతుంది. దీని ఆధారంగా బ్యాంకులు రుణసాయం అందిస్తాయి.

తెలుగు రాష్ట్రాలకు ప్రయోజనం

తెలంగాణలో ప్రస్తుతం పంటలకు బీమా పథకం అమల్లో లేదు. 2020లోనే ఆగిపోయింది. ఇటీవల ఫసల్ బీమా యోజన అమలు కోసం కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ... ఏ విధానం అనుసరించాలనే దానిపై తుది నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వరిసాగు గణనీయంగా పెరిగింది. వాతావరణ ఆధారిత బీమా పథకాన్ని విస్తరిస్తే రాష్ట్రంలోని రైతులతో పాటు పాడి, మత్స్య రంగాలకు మేలు కలుగుతుందని అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకం అమలులో ఉంది. పాడి, మత్స్య రంగాలు దాని పరిధిలో లేవు. మరోవైపు ట్రంప్ సుంకాల వల్ల ఏపీలోని ఆక్వా రంగం తీవ్రంగా నష్టపోతోంది. బీమా అమలుతో ఆయా రంగాలకు ఊరట లభిస్తుంది.

## బీసీ ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా..

# రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

నేను కేటీఆర్.. కేసీఆర్‌తో మాట్లాడి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా పైకి రావడానికి సంపూర్ణమైన బాధ్యత తీసుకుంటానని హరీశ్‌రావు తెలిపారు. ఆరోజు మీరు అడగకపోయినా హైదరాబాద్‌లో వడ్డెర సంఘానికి కేసీఆర్ ఎకరం భూమి ఇచ్చిందని గుర్తుచేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్‌లో వడ్డెర ఆత్మగౌరవ భవనానికి స్థలాలను కేటాయించిందని చెప్పారు. దాని నిర్మాణానికి డబ్బులు ఇచ్చిందని తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అంటే కటింగ్ మాస్టర్ అని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఎక్కడా కొత్త స్కీమ్ పెట్టింది లేదు కొత్త భవనం కట్టింది లేదని విమర్శించారు. కేసీఆర్ కట్టిన ఫ్లైఓవర్లకు, బిల్డింగ్ లకు రిబ్బన్లు కట్ చేసుడు.. కేసీఆర్ పెట్టిన స్కీములను కటింగ్ చేసుడు చేస్తుండని అన్నారు. కేసీఆర్ కిట్టు, బతుకమ్మ చీర, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ అన్ని పథకాలకు కత్తెర పెట్టిండని మండిపడ్డారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవులకు, కురుమలకు ఆత్మగౌరవ భవనాలను హైదరాబాద్‌లో నిర్మించామని చెప్పారు. రేవంత్ రెడ్డి.. ఒక రూపాయి అయినా బీసీల ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు ఇచ్చావా అని హరీశ్‌రావు విమర్శించారు.రేవంత్ రెడ్డికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ ప్రారంభించిన బీసీ ఆత్మగౌరవ భవనాలకు నిధులు విడుదల చేసి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వడ్డెర సమాజం రాజకీయంగా, ఆర్థికంగా పైకొచ్చే విధంగా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఎప్పుడూ అండగా ఉంటారని




తెలిపారు. వడ్డెర అంటే బండ జాతి, మొండి జాతి, మాట తప్పని జాతి అని హరీశ్‌రావు అన్నారు.

జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీతమ్మ భర్తను కోల్పోయి చిన్నపిల్లలు ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. గోపీనాథ్ చనిపోతే ఆ కుటుంబాన్ని అనాథలుగా వదిలేయమంటారా అని ప్రశ్నించారు. భర్త చనిపోతే ఏడ్చిన ఆడపడుచుని కాంగ్రెస్ నాయకులు అవహేళన చేశారని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరి ఓటు 11వ తారీఖు రోజు పోలింగ్ బూత్‌కు పోయి సునీతమ్మకు ఓటు వేయాలన్నారు. కారు మీద ఓటు గుద్దితే రేవంత్ రెడ్డి గువ్వ గుయ్యిమనాలన్నారు.

## నవంబరు 3 నుంచి

## ప్రైవేట్ కళాశాలల బంద్!

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ఆందోళన బాట పట్టాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 900 కోట్ల బకాయిలను నవంబర్ 1వ తేదీలోగా చెల్లించకపోతే, నవంబర్ 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలలను నిరవధికంగా మూసివేస్తామని తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య స్పష్టం చేసింది. ఈ మేరకు సమాఖ్య ఛైర్మన్ ఎన్. రమేశ్ బాబు ఆదివారం హైదరాబాద్‌లో మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రభుత్వం తమకు మొత్తం రూ. 1200 కోట్ల ఫీజు బకాయిలు ఉండగా, ఇప్పటివరకు కేవలం రూ. 300 కోట్లు మాత్రమే విడుదల చేసిందని రమేశ్ బాబు తెలిపారు. మిగిలిన రూ. 900 కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి సహకారం అందడం లేదు. మంత్రులు కూడా మా సమస్యలను పట్టించుకోవడం లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించకపోతే కాలేజీలను నడపడం కష్టమని, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని రమేశ్ బాబు హెచ్చరించారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోతే నవంబర్ 10వ తేదీన సుమారు 2 లక్షల మందితో భారీ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించారు. విచారణల పేరుతో ప్రభుత్వం తమను భయపెట్టాలని చూస్తోందని, పోలీసులను పంపితే ఒక్కరిని కూడా కాలేజీ ప్రాంగణంలోకి అనుమతించబోమని ఆయన తేల్చిచెప్పారు.

## ఇందిరమ్మ ఇంటి బిల్లుల చెల్లింపుల్లో స్వల్ప మార్పులు

-మొదటిపేజీ తరువాయి

కింద 90 పనిదినాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం(ఐహెచ్‌హెచ్‌ఎల్) పనులను చేసుకోవడానికి కేంద్రం అనుమతి ఇచ్చినందున ఈ మార్పులు అనివార్యమయ్యాయని ఆయన వెల్లడించారు. లబ్ధిదారుల షెడ్యూల్‌లో మాత్రమే మార్పులు జరుగుతాయి తప్పితే మొత్తం రూ.5 లక్షల చెల్లింపులో మార్పు ఉండదన్నారు. ఈ మేరకు ఆదివారం మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. "ప్రస్తుతం ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా మొదటి, రెండో దశలు పూర్తయిన తర్వాత రూ.లక్ష చొప్పున లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నాం. ఈ రెండు దశల చెల్లింపుల్లో ఎలాంటి మార్పులు లేవు. మూడో దశలో రూ.2 లక్షలు చెల్లిస్తున్నాం. ఇందులో మార్పులు చేసి రూ.1.60 లక్షలు అందిస్తాం. తర్వాత దశల్లో మిగిలిన డబ్బులను జమచేస్తాం. పరిపాలన సౌలభ్యం కోసం ఈ మార్పులు చేశాం. ఈ విషయాన్ని గమనించి లబ్ధిదారులు సహకరించాలి" అని మంత్రి పొంగులేటి విజ్ఞప్తి చేశారు.

## ముగ్గురికీ సవాలే!

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ ఉప ఎన్నిక జరుగుతుండటం తెలిసిందే. ఈ సీటును గెలుచుకుంటే నగరంలోనే సీఎంతో పాటు పార్టీ పట్టు బలపడుతుంది. అంతే కాదు.. రేవంత్‌రెడ్డి మోడల్(వెల్ఫేర్‌ండెవలప్‌మెంట్)కు విలువ పెరుగుతుంది. ఓటమి ఎదురైతే, అమలు కాని హామీలు (మహిళలకు నెలకు రూ.2500, తులం బంగారం తదితర స్కీమ్స్) ఇచ్చారనే పేరు మూటగట్టుకోవాల్సి వస్తుంది. ప్రజల నుంచి విమర్శల దాడి మరింత తీవ్రమవుతుంది. గెలిస్తే రాష్ట్రవ్యాప్తంగానూ ఉత్సాహంతో లోకల్‌బాడీ ఎన్నికలకు పార్టీకి మంచి బూస్ట్‌గా మారనుంది.

**కేటీఆర్‌కు సర్వైవల్ టెస్ట్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జూబ్లీహిల్స్‌లో గెలుపు ఎంతో అవసరం. తమ పార్టీ సిట్టింగ్ సీటు కావడంతో ఒక రకంగా చెప్పాలంటే 'సర్వైవల్ టెస్ట్'. గెలిస్తే, కేటీఆర్ ప్రో%-%అర్బన్ ఇమేజ్ (యువత, ఐటీ సెక్టార్) బలపడుతుంది. కేటీఆర్ ప్రచారం చేస్తున్న బుల్డోజర్ రాజ్, హైడ్రా డెమాలిషన్స్, పవర్ కట్స్ వంటి వాటికి ప్రజలు మద్దతిచ్చారని భావించాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ఫెయిలయిందని చెప్పేందుకూ ఇంతకు మించిన అవకాశం లేదు. కేటీఆర్ రాజకీయ సామర్థ్యానికి నిదర్శనంగా మారనుంది. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు పరిమితమైనప్పటి నుంచీ పార్టీ వ్యవహారాలన్నీ కేటీఆరే చూస్తున్నారు. పార్టీ ఫ్యూచర్‌కు కూడా కీలకం. ఇప్పటికే గ్రేటర్ పరిధిలోని పలువురు నేతలు పార్టీని వీడారు. ఓటమిపాలైతే పార్టీలో మిగిలే వారు బహుశా ఉండకపోవచ్చు. కేటీఆర్ లీడర్ ష్‌పైనా ప్రశ్నలు వెల్లువెత్తే అవకాశముంది. అందుకే కేటీఆర్ సైతం వీటిని తేలిగ్గా తీసుకోలేదు. బూత్‌స్థాయి నేతలతో సమావేశమవుతున్నారు. డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ విజయయాత్ర తిరిగి ఇక్కడి నుంచే అని చెబుతున్నారు. గెలిస్తే సక్సెస్ స్టార్‌గా కేటీఆర్ నిలుస్తారు.

కిషన్‌రెడ్డికి అవశ్యం..

బీజేపీ అభ్యర్థి గెలవడం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి అవసరం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ కిషన్‌రెడ్డి గెలిచిన సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలోనే ఉంది. ఓడితే పార్టీ దిగజారుతుంది. ఇప్పటికే పార్టీ బహిష్కృత నేత రాజాసింగ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను గెలిపిస్తారా? బీఆర్ఎస్‌ను గెలిపిస్తారా? అంటూ ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి ఎన్నిసార్లు కేంద్రమంత్రి అయినప్పటికీ హైదరాబాద్‌కు చేసిందేమీలేదని ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే విమర్శిస్తున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఈ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి బీజేపీకి వచ్చినన్ని ఓట్లకన్నా ఓట్లు పెరిగితే గుడ్డిలో మెల్ల. ఇంకా తగ్గితే కిషన్‌రెడ్డి ఇమేజ్ దిగజారుతుంది.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇంటికి బుల్డోజర్

-మొదటిపేజీ తరువాయి

పాలన తయారైందన్నారు. లిక్కర్ బాటిల్స్ స్టిక్కర్ కాంట్రాక్ట్ కోసం సీఎం అల్లుడు, మంత్రి కొడుకు పోటీ పడ్డారని, ఎవరికీ చెప్పలేక ఐఏఎస్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదని, ఓఆర్ఆర్ లోపల కాంగ్రెస్‌కు ఒక్క సీటూ రాలేదన్నారు. హైడ్రాలో పేదవాళ్లకు మాత్రమే రూల్స్ ఉంటాయని, పెద్దవాళ్లకు రూల్స్ ఉండవన్నారు. రేవంత్‌రెడ్డి కుటుంబం, తమ్ముళ్లు, మంత్రులు దోచుకోవడంపై దృష్టి పెట్టారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చరిత్ర మీకు తెలుసునని, రౌడీషీటర్లు, నేరచరిత్ర, బెదిరింపులకు పాల్పడే వాళ్లను గెలిపిస్తారా? అన్నారు. కారు కావాలో.. బుల్డోజర్ కావాలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బుల్డోజర్ ఇంటికి వస్తుందన్నారు.


మైనార్టీలకు ప్రాతినిధ్యమేదీ?

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రగతిని, రెండేళ్ల కాంగ్రెస్ మోసాల పాలనను చూసి ప్రజలు జూబ్లీహిల్స్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మైనార్టీ ప్రాతినిధ్యం లేని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో తొలిసారి వచ్చిందన్నారు. ఓవైపు ముఖ్యమంత్రి సెక్యులర్ ప్రభుత్వం అంటూనే మైనార్టీలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆరోపించారు.

కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణలో లోపాయికారిగా పని చేస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీతో కలిసి పనిచేస్తున్నారని, ఈ విషయంపై రాహుల్‌గాంధీ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామన్న నమ్మకం స్వయంగా ముఖ్యమంత్రితోపాటు ఆయన మంత్రులకూ లేదని ఎద్దేవాచేశారు. జూబ్లీహిల్స్‌లో రౌడీ కుటుంబానికి చెందిన వారికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని, లోపాయికారిగా ఓ ప్రాంతీయ పార్టీతో పొత్తుపెట్టుకుందని ఆరోపించారు.

## 'ఫీజు' బకాయిల్లో కోత వద్దు..

## తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల



హైదరాబాద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల్లో కోతలు విధించడం తగదని, అదే జరిగితే విద్యార్థిలోకం నుంచి ప్రతిఘటన తప్పదని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆంక్షలు విధించాలనే యోచనను ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. గత రెండేండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్లు అప్పు తెచ్చిందని, 3 లక్షల కోట్లు పన్నుల ద్వారా ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు. ఇతర అన్నిరంగాలకూ నిధులను కేటాయిస్తూ ఫీజు బకాయిల విడుదలలో మాత్రం సర్కారు నిర్లక్ష్యం చేస్తున్నదని ధ్వజమెత్తారు. మూసీ సుందరీకరణపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తుపై లేకుండాపోయిందని ఆరోపించారు. ప్రభుత్వ భూములను వేలం వేయవద్దని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు.

# స్వేచ్ఛా వాణిజ్యం బలోపేతం

కౌలాలంపూర్/న్యూఢిల్లీ

ఇష్టారీతిగా వ్యవహరిస్తూ అన్ని దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల సుత్తితో మోదుతున్న వేళ ఆసియాన్ దేశాలతో బంధంపై భారత్ దృష్టిసారించింది. ఆసియాన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం బలోపేతమే లక్ష్యంగా భారత్ ముందుకెళుతోందని ప్రధాని మోదీ ప్రకటించారు. అనిశ్చిత పరిస్థితుల్లోనూ ప్రపంచ సుస్థిరతకు, ప్రగతికి భారత్%–%ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం శక్తివంతమైన పునాదిగా మారుతోందని మోదీ వ్యాఖ్యానించారు. మలేసియాలోని కౌలాలంపూర్ నగరంలో ఆదివారం ప్రారంభమైన ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో మోదీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ శాంతిభద్రతలకు ఉగ్రవాదం పెను ముప్పుగా పరిణమించిందని, దీనిని ఎదుర్కొనేందుకు అందరం సమైక్యంగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందని మోదీ అన్నారు. ఆసియాన్%–%ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్(ఏఐటీఐజీఏ)ను వీలైనంత త్వరగా సమీక్షించాలని మోదీ అభిలషించారు.

మోదీ ప్రసంగ వివరాలను తర్వాత భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. "ఏఐటీఐజీఏ ఒప్పందం 15 ఏళ్ల క్రితం అమల్లోకి వచ్చింది. ఇప్పుడు భారత్%–%ఆసియాన్ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు బలోపేతమైతే ఇరు దేశాల ప్రజలు ఎంతో ప్రయోజనం పొందుతారు. ప్రాంతీయ సహకారం సైతం ఇనుమడిస్తుంది"అని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా ఆసియాన్, భారత్‌ల ఆర్థిక ప్రగతికి బాటలువేసే కీలకమైన సుస్థిర పర్యాటకంపై ఇరువర్గాలు ఒక ప్రకటన విడుదలచేశాయి. "ఇండో%–%పసిఫిక్‌లో ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య(ఆసియాన్) కూటమికి భారత్ గట్టి మద్దతుదారుగా నిలుస్తోంది. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం(2026%–%2030) అమలు కోసం ఆసియాన్%–%భారత్ ప్లాన్ ఆఫ్ యాక్షన్‌కు మద్దతు పలుకుతున్నాం. త్వరలో రెండో ఆసియాన్%–%భారత్ రక్షణ మంత్రుల సమావేశం, రెండో ఆసియాన్%–%భారత్ నౌకావిన్యాసాలు జరుపుదాం"అని మోదీ అన్నారు.

**నాలుగో వంతు మనమే**

"విశ్వమానవాళిలో నాలుగో వంతు జనాభాకు భారత్, ఆసియాన్ దేశాలే ప్రాతినిధ్యంవహిస్తున్నాయి. జనాభాను మాత్రమే కాదు మనం అత్యంత చరిత్రాత్మకమైన ఒప్పందాలు, విలువల బంధాలతో పెనవేసుకుపోయా. గ్లోబల్ సౌత్‌లో మనం కలిసి ముందడుగువేస్తున్నాం. కేవలం వాణిజ్య భాగస్వాములం కాదు సాంస్కృతిక సహచరులం. భారత్ అవలంభిస్తున్న యాక్ట్ ఈస్ట్ పాలసీకి ఆసియాన్ అనేది పునాదిరాయి. ఆసియాన్ లక్ష్యాలకు, ఇండో%–%పసిఫిక్ విషయంలో ఆసియాన్ వైఖరికి భారత్ ఎల్లవేళలా పూర్తిస్థాయిలో మద్దతు పలుకుతోంది.

ఒడిదుడుకుల కాలంలోనూ భారత్%–%ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం అనేది సుస్థిరాభివృద్ధిని కొనసాగించింది. ఈ బలమైన బంధమే యావత్ ప్రపంచ సుస్థిరాభివృద్ధి, ప్రగతికి కొత్త అంకురార్పణ చేస్తోంది. భారత్, ఆసియాన్ రెండూ విద్య, పర్యాటకం, శాస్త్రసాంకేతిక, ఆరోగ్య, శుద్ధ ఇంధనం, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో మరింత బలమైన పరస్పర సహకారాన్ని పెంపొందించుకుంటున్నాయి. ఇకమీదట సైతం సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించుకునేందుకు కలిసి పనిచేస్తాం. భారత, ఆసియాన్ ప్రజల మధ్య సత్సంబంధాలను పెంచుతాం. ఇందుకోసం భుజం భుజం కలిపి పనిచేసేందుకు భారత్ కట్టుబడి ఉంది. ఆసియాన్ పవర్ గ్రిడ్ కార్యక్రమం కోసం 400 నిపుణులకు పునరుత్పాదక ఇంధన రంగంలో శిక్షణనిప్పిస్తాం "అని మోదీ అన్నారు.

**సవాళ్లు ఎదురవుతున్నా..**

అంతర్జాతీయంగా సవాళ్లు ఎదురవుతున్నా డిజిటల్ సమ్మిళిత వృద్ధి, ఆహార భద్రత, సరకు రవాణా గొలుసు వంటి అంశాల్లో ఆసియాన్ దేశాలు సమష్టిగా పోరాడుతూ ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు ఇతివృత్తమైన 'సమ్మిళిత సుస్థిరత'భావనను శిఖరాగ్రాలపై నిలిపాయి. ఆసియాన్ దేశాల ప్రాధాన్యతలను మద్దతు పలుకుతూనే ఆసియాన్ దేశాలను ఇలాగే సమష్టిగా కలిపి ఉంచేందుకు భారత్ కృషిచేస్తుంది. ఆపత్కాలంలో ఆసియాన్ దేశాలను ఆదుకునేందుకు భారత్ సదా ఆపన్నహస్తం అందించింది. మనవతా సాయం, విపత్తు సాయం, సముద్రయాన భద్రత, సాగరసంబంధ వాణిజ్యాభివృద్ధికి భారత్ అండగా నిలబడుతుంది. 2026 ఏడాదిని 'ఆసియాన్%–%భారత్ సముద్ర సహకార సంవత్సరం'గా ప్రకటిస్తున్నాం"అని మోదీ చెప్పారు.

# కుమ్రం భీమ్ పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకం

న్యూఢిల్లీ/ఆసిఫాబాద్

నిజాం దురాగతాలపై యోధుడు కుమ్రం భీమ్ పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. కుమ్రం భీమ్ తన ధైర్యం, త్యాగంతో లక్షలాది మంది హృదయాలపై ముఖ్యంగా గిరిజన సమాజంపై చెరగని ముద్ర వేశారన్నారు. కుమ్రం భీమ్ 40 సంవత్సరాలు మాత్రమే జీవించినా.. ఆయన జీవితం ఎన్నో పాఠాలను నేర్పుతుందని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఆదివారం ప్రధాని తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 127వ ఎపిసోడ్‌లో 'జల్, జంగల్, జమీన్ హమారా' నినాదం కోసం ప్రాణాలర్పించిన ఆదివాసీ పోరాట యోధుడు కుమ్రం భీం గురించి ప్రస్తావించి నివాళులర్పించారు. "నేను ఇప్పుడు మిమ్మల్ని గతకాలపు జ్ఞాపకాల్లోకి తీసుకెళతాను. 20వ శతాబ్ద ప్రారంభాన్ని ఊహించుకోండి! అప్పుడు స్వాతంత్ర్యం వస్తుందనే ఆశ కనుచూపు మేరలో లేదు. బ్రిటీషవారు భారతదేశం అంతటా అడ్డూఅదుపు లేకుండా దోపిడీ సాగిస్తున్నారు. హైదరాబాద్ ప్రజలకు అణచివేత కాలం మరింత భయంకరం. క్రూరమైన, నిర్దయుడైన నిజాం దురాగతాలను కూడా వారు భరించవలసి వచ్చింది. పేదలు, అణగారిన వర్గాలు, ఆదివాసీలపై దౌర్జన్యాలు వర్ణనాతీతం. వారి భూములను లాక్కున్నారు. భారీగా పన్నులు విధించారు. ఈ అన్యాయాన్ని నిరసించిన వారి చేతులను నరికివేశారు. ఈ దురాగతాలకు వ్యతిరేకంగా 20 ఏళ్ల యువకుడు నిలబడ్డాడు. ఆ పేరు చెప్పే ముందు అతని ధైర్యం గురించి నేను మీకు చెబుతాను. నిజాంకు వ్యతిరేకంగా ఒక్కమాట మాట్లాడటం కూడా నేరంగా పరిగణించే ఆ రోజుల్లో సిద్దిఖీ అనే నిజాం అధికారిని ఆ యువకుడు బహిరంగంగా సవాలు చేశాడు. రైతుల పంటలను జప్తు చేయడానికి సిద్దిఖీని నిజాం పంపాడు. కానీ అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సిద్దిఖీని ఆ యువకుడు చంపాడు. నిజాం ప్రభుత్వ పోలీసుల నుంచి తప్పించుకుని వందల కిలోమీటర్ల దూరంలోని అసోంకు చేరుకున్నాడు. 1940లో ఆయనను నిజాం మనుషులు హత్య చేశారు. ఆ గొప్ప వ్యక్తి పేరు కుమ్రం భీమ్. ఈ నెల 22న ఆయన జయంతిని జరుపుకున్నాం. కుమ్రం భీమ్ ఎక్కువ కాలం జీవించలేదు. కానీ తన జీవితకాలంలో అసంఖ్యాక ప్రజల హృదయాలపై.. ముఖ్యంగా ఆదివాసీ సమాజంపై చెరగని ముద్ర వేశారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిలో కొత్త శక్తిని నింపారు" అని ప్రధాని అన్నారు. వచ్చే నెల 15న మనం 'ఆదివాసీ గౌరవ దినోత్సవం' నిర్వహించుకోనున్నామని చెప్పారు. "ఇది భగవాన్ బిర్సా ముండా జయంతి శుభ సందర్భం. దేశ స్వాతంత్ర్యం కోసం, ఆదివాసీ సమాజ హక్కుల కోసం ఆయన చేసిన కృషి సాటిలేనిది" అంటూ నివాళులర్పించారు.

**వందేమాతర గీతం 150 ఏళ్ల వేడుకలు**

వందేమాతర గీతం భారతీయుల్లో నిరంతరం దేశభక్తిని, ఐక్యతను నింపుతూ ఉంటుందని, అది భారతీయతకు శక్తిమంతమైన చిహ్నమని మోదీ అన్నారు. వందేమాతరం అనే ఒక్కపదమే మన గుండెల్లో ఎన్నో భావోద్వేగాలను కలిగిస్తుందని, శక్తినిచ్చి భరతమాత బిడ్డలుగా మన బాధ్యతలను గుర్తుచేస్తుందని చెప్పారు. బంకించంద్ర ఛటర్జీ రాసిన వందేమాతర గీతం వచ్చే నెల 7వ తేదీతో ఈ ఏడాది 150వ ఏట అడుగిడుతుందని, ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'ఆపరేషన్ సిందూర్'తో ఈ ఏడాది పండుగలు మరింత ఘనంగా జరిగాయన్నారు. భారతీయ కాఫీ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ సంపాదించుకుంటోందన్న మోదీ.. ఒడిసాలోని కోరాపుట్ సహా అనేక ప్రాంతాలను ప్రస్తావించారు.

**21వ శతాబ్దం భారత్-ఆసియాన్ దేశాలదే**

ఇరవైఒకటో శతాబ్దం భారత్–ఆసియాన్ దేశాలదేనని మోదీ చెప్పారు. ఆసియాన్ దేశాల విజన్ 2045, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు ఒకటేనన్నారు. రాబోయే తరాలకు సమృద్ధికరమైన, ఉజ్వలమైన భవిష్యత్ అందించే దిశగా చర్యలు తీసుకుందామన్నారు. మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో జరుగుతున్న ఆసియాన్ దేశాల సదస్సులో ఆయన వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ జనాభాలో నాలుగో వంతు ఆసియాన్ దేశాల్లోనే ఉన్నారని, భారత్–ఆసియాన్ దేశాలు భౌగోళికంగానే కాక ఉమ్మడి చారిత్రక విలువలు, కలిగి ఉన్నాయన్నారు. భారత్–ఆసియాన్ దేశాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముందడుగు వేస్తున్నాయని, ఈ భాగస్వామ్యం ప్రపంచ సుస్థిర అభివృద్ధికి బలమైన పునాదిగా మారుతుందని మోదీ చెప్పారు. ప్రతి విపత్తులోనూ ఆసియాన్ దేశాలకు భారత్ అండగా ఉందన్నారు.

# మణిపూర్‌లో పలు ఇళ్లు దగ్ధం

## సరిహద్దు దాటి మంటలు ఆర్పిన మయన్మార్ అగ్నిమాపక సిబ్బంది

**ఇంఫాల్:** సరిహద్దు ప్రాంతంలో పలు ఇళ్లు దగ్ధమయ్యాయి. మంటలు మరింతగా వ్యాపించడంతో ఫైర్ సిబ్బందికి కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో మయన్మార్ అగ్నిమాపక సిబ్బంది సరిహద్దులు దాటి వచ్చారు. మంటలు ఆర్పేందుకు సహకరించారు. భారత్, మయన్మార్ సరిహద్దు సమీపంలో ఉన్న మణిపూర్‌లోని టెంగ్నౌపాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం మోరే నగరంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ముస్లిం బస్తీలో పది ఇళ్లు దగ్ధమయ్యాయి. మంటలు, పొగలు దట్టంగా వ్యాపించాయి. కాగా, మణిపూర్ రాష్ట్ర అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, కమాండోలు, అస్సాం రైఫిల్స్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. స్థానికులతో కలిసి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే మంటలు మరింతగా వ్యాపించడాన్ని మయన్మార్ అగ్నిమాపక దళం సిబ్బంది గమనించారు. అగ్నిమాపక వాహనాలతో అంతర్జాతీయ సరిహద్దు దాటి మోరే చేరుకున్నారు. దగ్ధమవుతున్న ఇళ్ల మంటలను అదుపు చేసేందుకు సహకరించారు. మరోవైపు మయన్మార్ అగ్నిమాపక సిబ్బంది సహకారాన్ని మణిపూర్ పోలీస్ అధికారి కొనియాడారు. ఆ దేశ ఫైర్ బృందాలు సకాలంలో చేరుకోకపోతే పరిస్థితి చాలా దారుణంగా ఉండేదని అన్నారు. ఇలా ఆకస్మికంగా సరిహద్దులు దాటి సహకరించడం అరుదైన సంఘటన అని పేర్కొన్నారు. అగ్ని ప్రమాద బాధితులను





సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు చెప్పారు. ఈ భారీ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆస్తి నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు వివరించారు. కాగా, ఇండో-మయన్మార్ ఫ్రెండ్‌షిప్ గేట్ వెంబడి ఉన్న మోరే నగరం ఇరు దేశాల మధ్య కీలకమైన వాణిజ్య కేంద్రం. అయితే కరోనా మహమ్మారి, మయన్మార్‌లో నెలకొన్న అశాంతి కారణంగా 2020 మార్చి నుంచి అక్కడ వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోయాయి.

## ఇస్రో ఎల్‌వీఎం రాకెట్ సిద్ధం

బెంగళూరు

అత్యంత బరువైన ఉపగ్రహాలను మోసుకెళ్లే ఇస్రో వారి ఎల్‌వీఎం–3 రాకెట్ మరోసారి ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లోని ప్రయోగవేదిక మీదకు సీఎంఎస్–03 ఉపగ్రహాన్ని అమర్చిన ఎల్‌వీఎం–3 రాకెట్‌ను ఆదివారం తరలించారు. నవంబర్ రెండో తేదీన ఈ రాకెట్‌ను ప్రయోగించనున్నామని ఇస్రో ఆదివారం వెల్లడించింది. భారత్‌సహా విశాలమైన సముద్రప్రాంతంలో కమ్యూనికేషన్ సేవలు అందించే లక్ష్యంతో మల్టీబ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్‌ను ఎల్‌వీఎం3–ఎం5 రాకెట్ సాయంతో కక్షలో ప్రవేశపెట్టాలని నిర్ణయించడం తెల్సిందే. ఈ ఉపగ్రహం బరువు ఏకంగా 4,400 కేజీలు. భారత గడ్డ మీద నుంచి భూస్థిర కక్షలోకి ఇంతటి బరువైన ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించడం ఇదే తొలిసారికావడం గమనార్హం. గతంలో చంద్రయాన్%–%3 మిషన్ కార్యక్రమం కోసం ఎల్‌వీఎం%–%3 రాకెట్‌ను వినియోగించారు. ఈ రాకెట్‌ను ఇప్పటిదాకా నాలుగుసార్లు ఉపయోగించారు. పౌర, వ్యూహాత్మక, నావికా సేవలను సీఎంఎస్%–%03 ఉపగ్రహం అందివ్వనుంది.

## సల్మాన్‌పై పాక్ ఉగ్ర ముద్ర

**బలూచిస్తాన్‌ను దేశమంటూ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం**




న్యూఢిల్లీ

బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను పాకిస్తాన్ ఉగ్రవాదిగా ప్రకటించింది. ఇటీవల సౌదీ అరేబి యాలోని రియాద్‌లో జరిగిన కార్యక్రమంలో సల్మాన్ ఖాన్ బలూచిస్తాన్‌ను ప్రత్యేక దేశంగా ప్రస్తావించిన దగ్గర్నుంచి ఆ దేశం తీవ్ర ఆగ్రహంతో ఉంది. ఈ నేపథ్యంలో ఆయన్ను ఉగ్రవాదిగా పేర్కొంటూ ఆదివారం ఒక ఉత్తర్వు విడుదల చేసింది. ఉగ్రవాద వ్యతిరేక చట్టం%–%1997లోని నాలుగో షెడ్యూల్ ప్రకారం ఉగ్రవాదంతో సంబంధాలున్నట్లుగా అనుమానం ఉన్న వ్యక్తులను ఉగ్రవాదులుగా పేర్కొనవచ్చు. ఈ చట్టం ప్రకారం సల్మాన్‌ను పాక్ ఉగ్రవాదిగా పేర్కొంది. ఈ మేరకు అక్టోబర్ 16వ తేదీన బలూచిస్తాన్ ప్రభుత్వ హోం శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌ను తాజాగా పాక్ ప్రభుత్వం ధ్రువీకరించింది. ఆయన్ను స్వతంత్ర బలూచిస్తాన్ దోహదకారి (ఆజాద్ బలూస్తాన్ ఫెసిలిటేటర్)గా అందులో పేర్కొంది. దీని ప్రకారం ఆయనపై నిఘా, కదలికలపై నియంత్రణ. చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు అవకాశముంటుందని చెబుతున్నారు. మధ్యప్రాచ్యం భారతీయ సినిమాకు పెరుగుతున్న ఆదరణపై చర్చించేందుకు జోయ్ ఫోరం%–%2025 అక్టోబర్ 17న రియాద్‌లో ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. బాలీవుడ్ ఖాన్ త్రయం సల్మాన్, షారూక్, ఆమిర్ ఖాన్ ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సల్మాన్ మాట్లాడారు. 'హిందీ సినిమాను సౌదీ అరేబియాలో విడుదల చేస్తే సూపర్ హిట్టవడం ఖాయం. తమిళం, తెలుగు, మలయాళ సినిమాలతో ఇక్కడ కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతుంది. బలూచిస్తాన్, అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్.. ఇంకా ఈ ప్రాంతంలోని చాలా దేశాల వారు ఇక్కడ పని చేస్తున్నారు'అంటూ చేసిన ప్రసంగం సామాజిక మాధ్యమాల్లోనూ వైరల్‌గా మారింది.

## దేశవ్యాప్త ఎస్ఐఆర్ తొలివిడతపై ఈసీ సమావేశం




న్యూఢిల్లీ

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు భారత ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించి సోమవారం మధ్యాహ్నం 4.15 గంటలకు ఎన్నికల కమిషన్ మీడియా సమావేశం ఏర్పాటు చేస్తోంది. 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలతో సహా 10 నుంచి 15 రాష్ట్రాల్లో తొలి విడత ఎస్ఐఆర్ నిర్వహించే తేదీలను ఈసీ ఈ సందర్భంగా ప్రకటించే అవకాశం ఉంది.

**తొలి విడత ఎస్ఐఆర్ రాష్ట్రాల్లో..**

ఈసీ వర్గాల సమాచారం ప్రకారం, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో సాధ్యమైనంత త్వరగా ఎస్ఐఆర్‌ను పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ భావిస్తోంది. తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అసోం, పుదుచ్చేరిలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నందున తొలి విడత ఎస్ఐఆర్‌లో ఆ రాష్ట్రాలు చోటుచేసుకోనున్నాయి. అయితే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతున్న, జరగడానికి సిద్ధంగా ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికల అధికారులు తలమునకలై ఉంటారు కావున వాటి జోలికి వెళ్లరాదని భావిస్తోంది. బిహార్‌లో ఇటీవలే ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల కమిషన్ పూర్తి చేసి ఓటర్ల జాబితాను ప్రచురించింది. సెప్టెంబర్ 30వ తేదీ నాటికి తుది జాబితాలో 7.42 కోట్ల ఓటర్లు చోటుచేసుకున్నారు. నవంబర్ 6,11 తేదీల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడనున్నాయి.

## మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ

రాయ్‌పూర్: మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ. ఆదివారం మరో 21 మంది మావోలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బస్తర్ రేంజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లొంగిపోయిన మావోయిస్టులు కేశ్‌కాల్ డివిజన్ కుమారి, కిస్కోడా ఏరియా కమిటీ మావోయిస్టులని.. లొంగిపోయిన వారిలో కేశ్‌కాల్ డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేష్, మావోయిస్టులు కుయెమారి/కిస్కోడో ఏరియా కమిటీ, కేశ్కల్ డివిజన్ (నార్త్ సబ్ జోనల్ బ్యూరో)కు చెందినవారు. వీరిలో డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేశ్ ఉన్నారు. ఆయుధాలతో సహా లొంగిపోయిన మావోయిస్టుల్లో నాలుగు మంది డివిజన్ స్థాయి కమాండర్లు, తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు ,ఎనిమిది మంది పార్టీ సభ్యులుగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇక 21 మంది మావోయిస్టుల్లో 13 మంది మహిళలు, ఎనిమిది మంది పురుషులున్నారు. లొంగిపోయిన మావోయిస్టులు మూడు ఏకే–47 రైఫిళు ,,నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, ఆరోనంబర్ 303 రైఫిళ్లు, రెండు సింగిల్ షాట్ రైఫిళ్లు, ఒక బీజీఎల్ ఆయుధాన్ని సరెండర్ చేసినట్లు బస్తర్‌రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పీ సుందర్‌రాజ్ వెల్లడించారు.





# ఎంత అలసిపోయినా అది చేస్తే మాత్రం.. ఎనర్జీ వచ్చేస్తుంది

ఇటీవల కాలంలో దక్షిణాదిన అతి తక్కువ సమయంలో 'స్టార్‌డమ్' సంపాదించిన హీరోయిన్లలో శ్రీలీల టాప్‌లో ఉంది. తెలుగులో బిజీగా ఉంటూనే, మరోవైపు బాలీవుడ్‌లోనూ ఎంటరవుతోంది డ్యాన్సింగ్ క్వీన్. మాస్ మహారాజ్ రవితేజ సరసన 'మాస్ జాతర 'తో అలరించేందుకు సిద్ధమైన ఈ వైరల్ వయ్యారి పంచుకున్న కొన్ని ముచ్చట్లివి..

సెట్లో నిశ్శబ్దంగా ఉండటం నాకు నచ్చదు. సెట్ అంతా కలియతిరుగుతూ, అందర్నీ పలకరిస్తూ సందడిగా ఉంటా. కో-స్టార్స్ మీద సరదాగా ప్రాంక్స్ చేస్తా. సెట్ నుంచి బయటకి రాగానే ఆ రోల్ నుంచి స్విచాఫ్ అయిపోతా. అందుకే ఒకేసారి రెండు మూడు సినిమాలు చేస్తున్నా. షూటింగ్‌తో ఎంత అలసిపోయినా... పుస్తకం తెరిస్తే మాత్రం ఆసక్తిగా చదువుతా. బుక్ రీడింగ్ చాలా ఇష్టం. కొత్త భాష నేర్చుకోవడం అంటే భలే ఆసక్తి. ఆరు భాషల్లో గలగలా మాట్లాడతా. ఇంట్లో అందరం తెలుగులోనే మాట్లాడతాం. బెంగళూరులో పెరిగాను కాబట్టి కన్నడ వచ్చు. భాష మీద ఇష్టంతో తమిళం నేర్చుకున్నా. మెడిసిన్ ముంబాయిలో చేయడం వల్ల హిందీ వచ్చేసింది. ఇక స్కూల్‌లో సెకండ్ లాంగ్వేజ్ ఫ్రెంచ్ కాబట్టి అది కూడా వచ్చు. ఇంగ్లీషు
ఎలాగూ మాట్లాడేస్తా. చిన్నప్పటి నుంచీ మేకప్ వేసుకోవడమంటే సరదా. అమ్మ హ్యాండ్‌బ్యాగ్ నుంచి లిప్‌స్టిక్ దొంగిలించి మరీ వేసుకునేదాన్ని. ఓసారి దొరికిపోయి అమ్మతో అట్లకాడ దెబ్బలు కూడా తిన్నా. అమ్మ చేసిన అన్నం, ముద్దపప్పు అంటే ఇష్టం. వాటికి నెయ్యి, ఆవకాయ జోడించి.. లొట్టలేసుకుంటూ లాగించేస్తా. పనీర్ మండీ అంటే చాలు... ఎనర్జీ వచ్చేస్తుంది. నిద్ర లేవగానే స్ట్రెచెస్ చేసి.. ఫోన్ చెక్ చేసుకుంటా. తర్వాత బ్లాక్ కాఫీ తాగి, కాసేపు వ్యాయామం చేస్తా. ఆపై కాసేపు ప్రశాంతంగా నచ్చిన సంగీతం వింటా. మ్యూజిక్ వింటే నాకు ఎక్కడలేని ఉత్సాహం వచ్చేస్తుంది. రోజంతా హైపర్‌గా ఉంటా. నేను మాట్లాడడం మొదలుపెడితే పాజ్ బటన్ ఉండదు. వస పిట్టలా వాగుతా. అందుకే 'నువ్వు గోడలతో కూడా మాట్లాడగలవు లీలా' అంటారు ఫ్రెండ్స్. నాకు కాబోయేవాడికి ముచ్చటగా మూడు లక్షణాలుండాలి. మొదటిది... కొన్ని విషయాల్లో నన్ను భరించడం కష్టం. అయితే ఆ కష్టాన్ని కూడా ఇష్టంగా భరించాలి. రెండోది... చక్కని హాస్య చతురతతో నవ్వించే వాడై ఉండాలి. మూడోది.. ఫ్యామిలీమ్యానై వుండాలి. ఈ మూడు గుణాలుంటే కళ్లు మూసుకుని ఓకే చేస్తా. కాకపోతే పెళ్లి చేసుకునేందుకు బోలెడు సమయం ఉంది. ఇప్పటికీ అన్ని విషయాల్లోనూ అమ్మ మీదే ఆధారపడతా. అమ్మ లేకుండా ఒంటరిగా నిద్రపోలేను. నాకు భయం. అందుకే ఔట్‌డోర్ షూటింగ్‌లకు అమ్మను వెంట తీసుకెళ్తా. కోపం వస్తే అమ్మ మీద అరిచేస్తా. కోపం చల్లారాక అమ్మను తిట్టినందుకు ఏడుస్తా.

# అప్పుడు నీడ పోయింది.. ఇప్పుడు గేదె దెయ్యం

తెలుగులో ఇప్పటివరకు చాలా హారర్ సినిమాలు వచ్చాయి. దాదాపుగా ప్రతిదానిలోనూ పెద్దవాళ్లు లేదంటే ఓ వయసు ఉండే పిల్లలు చనిపోయి దెయ్యాలుగా మారడం చూస్తుంటాం. కానీ 9 నెలల పిల్లాడు దెయ్యమై పగ తీర్చుకుంటే ఎలా ఉంటుంది? అనే కాన్సెప్ట్‌తో టాలీవుడ్‌లో ఓ మూవీ తీస్తున్నారు. అదే 'నెపోలియన్ రిటర్న్స్'. గతంలో నీడ పోయింది సర్ అనే స్టోరీతో మూవీ తీసిన ఆనంద్ రవి అనే దర్శకుడు.. ఇప్పుడు ఈ మూవీతో వస్తున్నాడు. దర్శకత్వం వహించడంతో పాటు హీరోగానూ ఆనంద్ రవి నటిస్తున్నాడు. ఆటో రాంప్రసాద్, దివి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతానికైతే గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఇందులో గేదె దెయ్యం వచ్చింది, నన్ను పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయమంది అనే డైలాగ్స్ చెప్పారు. కానీ ఆదివారం జరిగిన ఈవెంట్‌లో దర్శకహీరో ఆనంద్ రవి మాట్లాడుతూ.. మెయిన్ ప్లాట్ ఏంటో చెప్పాడు. 9 నెలల వయసు అంటే సరిగా నిలబడం, నడవడమే రాదు. అలాంటిది పిల్లాడు దెయ్యంగా మారి పగ తీర్చుకోవడం అనే పాయింట్ బాగానే ఉంది. కానీ దాన్ని ప్రెజెంట్ చేస్తారో చూడాలి?



# రష్మిక ముఖానికి సర్జరీ.. అసలేమైంది

ఇండస్ట్రీ .. ఒక గ్లామర్ ప్రపంచం. ఇక్కడ అందం అనేది చాలా ముఖ్యం. హీరోయిన్లకు అయితే అదే కెరీర్ అని చెప్పొచ్చు, అందుకే హీరోయిన్లు పొట్ట మాడ్చుకొని ఫిట్ గా ఉండడానికి జిమ్ చేస్తారు. ఇక అందాన్ని పెంచుకోవడానికి సర్జరీలు అని, ఫేస్ ట్రీట్ మెంట్స్ అంటూ చేయిస్తునే ఉంటారు. అయితే ఈ మధ్య ప్రతి ఒక్కరు కూడా ఫేస్ ట్రీట్ మెంట్ చేయించుకుంటున్నారు. లిప్ ఫిల్లర్లు వేయిస్తున్నారు. కొంతమందికి అవి సెట్ అవుతున్నా ఇంకొంతమందికి అస్సలు సెట్ అవ్వడం లేదు. ఇక ఇప్పుడు ఈ ఫేస్ ట్రీట్ మెంట్లు, సర్జరీల సంగతి ఎందుకు ఆంటే నేషనల్ క్రష్ రష్మిక మందన్నా సైతం ఆమె ముఖానికి ట్రీట్ మెంట్ చేయించింది. ఈ విషయాన్నీ రష్మికనే స్వయంగా చెప్పుకొచ్చింది. తాజాగా ఆమె ఎయిర్ పోర్ట్ లో ముఖానికి మాస్క్ తో కనిపించింది. సాధారణంగా సెలబ్రిటీలు అందరూ ముఖానికి మాస్క్ తోనే కనిపిస్తారు. కానీ, మీడియాకు ఫోటోలు ఇవ్వడానికి కచ్చితంగా మాస్క్ తీస్తారు. నిన్న రష్మిక ది గర్ల్ ఫ్రెండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కోసం హైదరాబాద్ కు వస్తూ ఎయిర్ పోర్టులో దర్శనమిచ్చింది. బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్ లో బ్లాక్ మాస్క్ తో కనిపించింది. అక్కడ ఉన్న కెమెరా మ్యాన్స్.. రష్మికను మాస్క్ తీయమని కోరగా.. ఫేస్ ట్రీట్ మెంట్ అయ్యింది గయ్స్.. తీయలేను అని చెప్పింది. దీంతో రష్మిక ముఖం అందంగానే ఉంటుంది కదా.. పేస్ ట్రీట్మెంట్ ఎందుకు.. ? అని ఆరాలు తీయడం మొదలుపెట్టారు. ఇక ముందు ముఖానికి ఇప్పటి రష్మిక ముఖానికి కొద్దిగా తేడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆమె లిప్స్ దగ్గర సర్జరీ చేయించుకుందని నెటిజన్స్ మాట్లాడుకుంటున్నారు. ఆమె పై పెదవి ఉబ్బినట్లు కనిపిస్తుంది. ఇక పెళ్ళిలో కొత్తగా కనిపించడానికి అమ్మడు రెడీ అవుతుండొచ్చు అని మరికొందరుచెప్పుకొస్తున్నారు . ఏదిఏమైనా ఇలాంటివి మంచిది కాదు.. రష్మిక నేచురల్ గానే బావుంటుంది అని అభిమానులు చెప్పుకొస్తున్నారు.

# 2026లో చిరు ఫ్యాన్స్‌కి సూపర్బ్ ట్రీట్.. ఇక సందడే సందడి



మెగాస్టార్ చిరంజీవి పదేళ్ల గ్యాప్ తర్వాత రీ ఎంట్రీ ఇచ్చి వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు. ఆయన రీ ఎంట్రీ చిత్రం ఖైదీ నంబర్ 150 సూపర్ హిట్ కావడంతో సినీ పరిశ్రమలో చిరు మళ్లీ తన ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఆ తర్వాత వచ్చిన ఆచార్య చిత్రానికి మంచి స్పందన రాకపోవడం, గాడ్ ఫాదర్ సినిమా అంచనాలు అందుకోకపోవడం ఫ్యాన్స్‌ని నిరాశపరిచింది.ఆ తరువాత వచ్చిన వాల్తేరు వీరయ్య సినిమా హిట్ అయినప్పటికీ, భోళా శంకర్ నిరాశపరిచింది. ఈ సినిమా తర్వాత దాదాపు ఏడాది పాటు చిరంజీవిని వెండి తెరపై చూడడం సాధ్యం కాలేదు. కొన్నాళ్లుగా విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నారు చిరు. ఈ సినిమా 2026 సమ్మర్‌కు రానుంది.. గ్రాఫిక్స్, కొన్ని రీ-షూట్‌లు కారణంగా రిలీజ్ ఆలస్యం అయింది. ఏదేమైన సమ్మర్‌లో రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే విశ్వంభర షూటింగ్ పూర్తి కాగా, చిన్న ప్యాచ్ వర్క్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేస ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా మల్లిడి వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతోంది.మరోవైపు అనీల్ రావిపూడి దర్శకత్వంలో మన శంకర వర ప్రసాద్ చిత్రం చేస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

చిరు -బాబి కాంబినేషన్లో కొత్త చిత్రం 2026 దసరా లేదా దీపావళికి రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాపై కూడా మంచి అంచనాలు ఉన్నాయి. మరొక ఆసక్తికర విషయం ఏమిటంటే, చిరు.. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సినిమా చేయనుండగా, ఈ సినిమాని 2026లో సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు. ఏదేమైనా 2025లో చిరు నుంచి ఒక్క సినిమా రాకపోయినా 2026లో మాత్రం వడ్డీతో సహా తీర్చేసేందుకు సిద్ధమయ్యారు మెగాస్టార్

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.